




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 293, పేజీలు - 08

మంగళవారం, మార్చి 11, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







# కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు

## - జోస్యం చెప్పిన కేటీఆర్

- 16వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆ తర్వాత నోటీసులు ఇస్తారన్న కేటీఆర్
- ఈనెల 17న నాకు నోటీసులు ఇస్తారు, అరెస్ట్ అని ప్రచారం చేస్తారు
- ఫార్ములా ఈ రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసేనని వ్యాఖ్య
- తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈ కార్ రేసు కేసులో మళ్ళీ నోటీసులు ఇస్తారు.. 16 బడ్జెట్ పెట్టి,17 నోటీసులు ఇచ్చి మళ్ళీ పిలుస్తారని కేటీఆర్ జోస్యం చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న తరవాత మీడియా ప్రితనిధులతో చిట్ చాట్ నిర్వహించారు. తనపై కేసుల విషయంలో ప్రతి బడ్జెట్ సమావేశంలో ఇలాగే చేస్తారన్నారు. ఇది ముమ్మాటికీ లొట్టపీసు కేసని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్ రేస్ కేసు వల్ల ఏం లాభం జరిగిందో నేను చెప్తానన్నారు. పోటీలు ఆపేయడం వల్ల భారీగా నష్టం జరిగిందన్నారు. ఇప్పుడు 200 కోట్లు పెట్టి ప్రపంచ సుందరి పోటీలు పెడుతున్నారు దీనివల్ల లాభం ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడుతానంటున్నాడు దానికి లక్ష కోట్లు కావాలని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**- అసెంబ్లీకి కేసీఆర్ హాజరు**

అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. బుధవారం గవర్నర్ ప్రసంగానికి ఆయన హాజరవుతారని ఆ తర్వాత కూడా కొన్ని కార్యక్రమాలకు హాజరవుతారన్నారు. అయితే కేసీఆర్

2లో..

### కాంగ్రెస్‌తో సహా ఎవరితోనూ

# పొత్తు ఉండదు

## - ఆమ్ ఆద్మీ పార్టీకి రాజకీయాలు అంటే సేవ అన్న అతిశీ



**పనాజీ (ప్రశ్న న్యూస్)** గుజరాత్, గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సహా ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని, తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిశీ స్పష్టం చేశారు. ఏ పార్టీతోనూ పొత్తులపై చర్చలు జరపలేదని ఆమె తేల్చి చెప్పారు. ఆమె గోవాలో మీడియాతో మాట్లాడుతూ, గోవా, గుజరాత్‌లలో తాము సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని వెల్లడించారు. కూటమిగా పోటీ చేయడంపై ఇప్పటి వరకు ఎవరితోనూ చర్చించలేదన్నారు. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గోవాలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ నుండి గెలిచిన 11 మందిలో ఎనిమిది మంది బీజేపీలో చేరారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని తెలిపారు. తమ పార్టీ నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే, వారు రెండు నెలలు కూడా ప్రతిపక్షంలో ఉండరని ప్రచారం చేశారని, కానీ వారు ఇప్పటికీ పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చి డబ్బు సంపాదించాలనుకోలేదు కాబట్టే వారు ఇప్పటికీ ఆమ్ ఆద్మీ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 11 మందిలో ఎనిమిది మంది బీజేపీలో చేరాక, ఇంకా భావసారూప్యత ఎక్కడుందని ప్రశ్నించారు. బీజేపీ తమ ఎమ్మెల్యేలను కూడా ఆకర్షించినప్పటికీ వారు పార్టీ మారలేదని అన్నారు. ఎందుకంటే, తమకు రాజకీయాలంటే ప్రజాసేవ అని ఆమె వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై అతిశీ స్పందిస్తూ,

2లో..

### క్రిమినల్స్ ఎప్పుడూ

# కేసులకు భయపడరు

## - కేటీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ చెల్లని రూపాయి అని ఆయన గురించి మాట్లాడటం వృథా అని సీఎం రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్‌లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని. వాళ్ల పిచ్చి మాటలు, దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రాకూడదనేది తన అభిప్రాయని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ ఇలా స్పందించారు. కేటిఆర్ అన్నట్లు నిజంగానే అసెంబ్లీకి వచ్చే స్థాయి కేసీఆర్ కు లేదని సెటైర్ వేశారు. క్రిమినల్స్ కేసులకు భయపడరు. భయపడే వ్యక్తే అయితే నేరాలు చేయడన్నారు. కేసులకు తాను భయపడబోనని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఇలా స్పందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో హరీష్ రావు బీజేపీకి పని చేశారని ఆయన దగ్గర ఉండి బీజేపీకి ఓట్లు వేయించడం వల్లనే కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్నారు. హరీష్ రావు బీజేపీకి పూర్తిగా లొంగిపోయాడని స్పష్టం చేశారు. రైతులకు కష్టాలు ఎదురవుతున్నాని తెలిస్తే చాలు, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పైశాచిక ఆనందం పొందుతున్నారని రేవంత్ అసహనం వ్యక్తం చేశారు.

2లో..

### అమరావతి అప్పులు

# ఏపీ రుణపరిమితిలోకి రావు

## - చంద్రబాబు సర్కార్‌కు కేంద్రం గుడ్ న్యూస్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నుంచి కేంద్రం ఇప్పిస్తున్న రుణాలు ఏపీకి భారం కాబోవని కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఆ రుణాలు అసలు ఏపీ రుణ పరిధిలోకి రావని స్పష్టం చేసింది. వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ ఒకరు అమరావతికి చేస్తున్న రుణాలు గురించి, ఏపీ ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం పరిమితి గురించి అడిగిన ప్రశ్నకు కేంద్ ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధురి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

**- అమరావతి అప్పులపై ప్రశ్న అడిగిన వైసీపీ ఎంపీ**

అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకుంటున్న రుణాలు ఏపీ రుణ పరిధిలోకి రావన్నారు. ఇప్పటి వరకూ అమరావతికి ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద రెండున్నర వేల కోట్లు ఇచ్చామని వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 6,700 కోట్ల రుణఆమోదానికి సాయం చేశామన్నారు.

2లో..

### అధికారాన్ని అడ్డుపెట్టుకొని

# భూకబ్జాలకు పాల్పడుతున్నారు

## - హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదుల వెల్లువ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో అధికారాన్ని ఉపయోగించి కొందరు నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. సోమవారం మొత్తం 63 ఫిర్యాదులు అందాయి. తుర్కయాంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని వివిధ ప్రాంతాల ప్రజలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలను సృష్టించి, పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పన్నులు తగ్గించాలని కోరవద్దు

## - పరిశ్రమ వర్గాలకు గడ్కరీ సూచన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే

2లో..

# ప్రణయ్ హత్య కేసులో సంచలన తీర్పు

- అమృతను ప్రేమించి పెళ్లిచేసుకున్న ప్రణయ్
- 2018లో ప్రణయ్ ని హత్య చేయించిన అమృత తండ్రి మారుతిరావు
- ఏ1గా ఉన్న మారుతిరావు 2020లో ఆత్మహత్య
- ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు మరణశిక్ష విధించిన కోర్టు



2లో..

### బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే

# ఏపీతో సమస్య వచ్చేది కాదు

## - పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్న సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తయి ఉంటే, ప్రస్తుతం నీటి విషయమై ఆంధ్రప్రదేశ్‌తో సమస్యలు తలెత్తేవి కావని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్‌ను గద్దె దించి తాము అధికారంలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని

2లో..

# మంగళగిరిలో ఉచిత బస్సు సేవలు

## - ప్రారంభించిన మంత్రి లోకేష్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. నియోజకవర్గంలోని రెండు కీలక ప్రాంతాలకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు.

2లో..

# తెలంగాణ సర్కార్ కు జాక్ పాట్

## - 400 ఎకరాల భూములతో 40వేల కోట్ల ఆదాయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి జాక్ పాట్ తగిలింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత ప్రభుత్వం చేసిన అప్పులకు వందలకోట్లు వడ్డీ కడుతున్నాం అంటూ పదేపదే చెబుతున్న రేవంత్ సర్కార్ ఇది మామూలు అవకాశం కాదు. వడ్డీ భారంతో అనుకున్న స్థాయిలో పథకాలను అమలు చేయలేకపోతున్నాం, ఇంతలా ఖజానా ఖాళీ అయ్యిందని ఊహించకుండా పథకాలు ప్రకటించామని మాట్లడే రేవంత్ ప్రభుత్వానిక జాక్ పాట్ తగిలింది. తెలంగాణ ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు తీరిపోయే మార్గం ఇన్నాళ్లకు దొరికింది. పూర్తిగా అప్పుల భారం తీరిపోతుందని చెప్పలేం కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో కాస్త ఆర్థిక ఉపసమనం కలిగిస్తుంది.

**- వివాదాలు లేకుండా ప్లాన్**

ఎప్పుడో పాతికేళ్ల క్రితం చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ వంటి సంస్థలకు కేటాయించిన భూములు వివాదాల్లో పడి ఎటూ కాకుండా మిగిలిపోయాయి. తాజాగా కోర్టు కేసుల నుంచి ఆ ఖరీదైన భూములు బయటపడ్డాయి. దీంతో వాటిని అమ్మి పెద్ద ఎత్తున నిధులు సమీకరించుకోవాలని భావిస్తోంది

2లో..

### అనర్హులకు ఇళ్లు మంజూరు

# చేస్తే రద్దు చేస్తాం

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనర్హులకు ఇళ్లు మంజూరైనట్లు గుర్తిస్తే, నిర్మాణం ఏ దశలో ఉన్నా వాటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని సూచించారు. జనవరి

2లో..

## కాంగ్రెస్‌తో సహా ఎవరితోనూ పొత్తు ఉండదు

తమ పార్టీకి ఏం జరుగుతుందనే విషయంతో తమకు సంబంధం లేదని, ప్రజలకు ఏం జరుగుతుందనేదే ముఖ్యమని అన్నారు. అధికారంలోకి వచ్చాక 250 మొహల్లా క్లినిక్‌లను మూసివేస్తామని బీజేపీ ప్రకటించిందని, ఉచిత మందులను కూడా నిలిపివేస్తామని చెబుతోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోతే విద్యుత్ కోతలు మొదలవుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉండదని కేజ్రీవాల్ ముందే హెచ్చరించారని గుర్తు చేశారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు

స్థాయి వేరని ఆయన స్థాయికి కాంగ్రెస్ నేతలు ఎవరూ సరిపోరన్నారు.కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో మాట్లాడే పిచ్చి మాటలు, పనికి మాలిన మాటలు వినకూడదనేది ఓ కుమారుడికి తన ఆలోచన అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

**- మోడీని మంచోడనకపోతే జైల్లో వేస్తారు**

మోడీ మంచోడు అనకపోతే జైల్లో వేస్తాడని కిషన్ రెడ్డి ఆ పని చేయలేదు కదా ఆయన నిస్సహాయుడని కేటీఆర్ వ్యాఖ్యానించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కోసం ముందు పడి కృషి చేసింది మేము, కానీ వాళ్ళు పేరు పెట్టుకుంటున్నారని విమర్శించారు. శ్రవణ్ ను 2023 లో నామినేట్ చేశాం అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. అందుకే కేసిఆర్ మళ్ళీ గుర్తించి అవకాశం ఇచ్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి మాట ఢిల్లీ లో నడవటం లేదు కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. అందుకే ఆయనది నడవటం లేదు ఎక్కే విమానం దిగె విమానం తప్ప చేసేది ఏమీ లేదని రేవంత్ రెడ్డిని ఎద్దేవా చేశారు.

**- ఢిల్లీలో రేవంత్ మాట చెల్లుబాటు కావడం లేదు**

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు కావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించారని అందుకే ఢిల్లీలో రేవంత్ మాటకు విలువ లేకుండా పోయింది అని కేటీఆర్ ఆరోపించారు. ఎక్కే విమానం, దిగే విమానం తప్ప రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి చేసిందేమీ లేదు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలైనా పూర్తి స్థాయి కేబినెట్ లేదు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**- భారీ టీడీఆర్ స్కామ్‌కు తెర లేపుతున్న రేవంత్**

రేవంత్ రెడ్డి వెనక నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కేటీఆర్ ఆరోపించారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని టీడీఆర్ ఎక్కడెక్కడ ఉన్నయో ఆయన చుట్టూ ఉన్న నలుగురు బ్రోకర్లు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వందల వేల కోట్ల కుంభకోణానికి నలుగురు బ్రోకర్లతో సీఎం రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని ఆరోపించారు.

# అమరావతి అప్పులు ఏపీ రుణపరిమితిలోకి రావు

ఇప్పటికే ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు మంజూరయ్యాయన్నారు. అయితే ఇంకా పంపిణీ జరగలేదన్నారు. ప్రస్తుత ప్రాజెక్టులో గరిష్టంగా పది శాతానికి మించకుండా పదిహేను వందలకోట్ల ప్రత్యేక సాయంగా కూడా చేయాలని నిర్ణయించామన్నారు. రుణ మంజూరు చేసినప్పుడు ఉన్న రూల్స్ ప్రకారం నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు.

**- అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్ట్**

అంటే అమరావతి నిర్మాణానికి మాత్రమే నిధులు వెచ్చించాలని ఆ అప్పులు ఏపీ పరిధిలోకి రావని కేంద్రం చెప్పినట్లయింది. అమరావతి పనుల ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. రూ.48 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. ఆ టెండర్లకు రెండ్రోజుల్లో అగ్రిమెంట్ ప్రక్రియ కూడా పూర్తి చేయనునునారు. ఆ వెంటనే పనులు సైతం ప్రారంభం అవుతాయి. అమరావతి అభివృద్ధి సీఆర్డీయే చూసుకుంటుంది. సీఆర్డీయేనే నిధులు సేకరించి ఖర్చు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా సపోర్టు చేస్తుంది. అమరావతి కోసం ఖర్చు చేసే డబ్బు మళ్లీ అమరావతినే సంపాదించుకుంటుందని ప్రభుత్వం చెబుతోంది.

**- ఈ నెలలో ప్రారంభం కానున్న నిర్మాణాలు**

అమరావతి సెల్ఫ్ సస్టేయినింగ్ ప్రాజెక్ట్. రాజధానిలో పెట్టే ప్రతి రూపాయి మళ్లీ తిరిగి వస్తుంది. సీఆర్డీయేనే రాజధానిని అభివృద్ధి చేస్తుంది. ఆ తర్వాత ప్లాట్లను అమ్మి నిధులు సేకరిస్తుంది. వాటి ద్వారా రాజధాని కోసం తెచ్చిన అప్పులు మొత్తం చెల్లిస్తుంది. సీఆర్డీయేను అలా డిజైన్ చేశామని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అమరావతిలో వివిధ సంస్థలకు భూములు కేటాయించారు. అవి కూడా సమాంతరంగా నిర్మాణాలు చేపట్టనున్నాయి. స్థలాలు కేటాయించిన చోట నిర్మాణాలు ప్రారంభించకపోతే స్థలాల కేటాయింపులు రద్దు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల నినాదంతో ఎన్నికలకు వెళ్లింది. టీడీపీ అమరావతి నినాదంతోనే ఎన్నికలకు వెళ్లింది. మూడు ప్రాంతాల్లోనూ కూటమి తిరుగులేని విజయం సాధించడంతో ప్రజంలతా అమరావతికి మద్దతు పలికినట్లయింది. దీంతో అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం ఎలాంటి సంకోచం లేకుండా ముందుకెళ్తోంది. వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది .

# క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు

ఎస్ఎల్బీసీని పడావ్ పెట్టి కాళేశ్వరం కట్టిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి ఉంటే ఈరోజు ప్రమాదం జరిగేది కాదన్నారు. గతంలో రెండో పంట 35లక్షల ఎకరాలు వేశారు. కానీ ఇప్పుడు మొదటి సారి రాష్ట్రంలో 55 లక్షల ఎకరాలలో రైతులు పంటలు వేశారని గుర్తు చేశారు. కాళేశ్వరం కట్టామని చెప్పుకుంటున్నామని ఇప్పుడు కరువు వచ్చిందని అంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇస్తున్న నిధులెంత కేంద్రం ఇస్తున్న నిధులెంతో తేల్చుకుందామని చర్చకు రావాలని కిషన్ రెడ్డికి రేవంత్ సవాల్ చేశారు. చర్చకు తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వస్తామని కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చిద్దామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి ఎన్ని పన్నులు కట్టాం, వాళ్లు ఎన్ని ఇచ్చారో లెక్క తేలుద్దామని సవాల్ చేశారు. తెలంగాణకు అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మాసం చేస్తామన్నారు. రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణకు వ్యతిరేకంగా ఈటల రాజేందర్, లక్ష్మణ్ ఆందోళనలు చేస్తూ అడ్డుపడున్నారని మళ్లీ వాళ్లే భూసేకరణ చేయడం లేదని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. రాష్ట్ర సమస్యలపై చర్చించడానికి భట్టి విక్రమార్క అఖిలపక్షానికి ఆహ్వానిస్తే బీజేపీ నాయకులు ఎందుకు రాలేదో చెప్పాలని రేవంత్ సవాల్ చేశారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ సమావేశానికి కిషన్ రెడ్డి ఎందుకు రాలేదని నిలదీశారు. మోడీ బుల్లెట్ ట్రైన్ గుజరాత్ కి ఇచ్చారు మరి తెలంగాణ కు ఎందుకు ఏమీ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తాను ఢిల్లీకి వెళ్లి అడిగినందునే కాజీపేట కొచ్ ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు అవసరం అయితే 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని రేవంత్ స్పష్టం చేశారు.

# మంగళగిరిలో ఉచిత బస్సు సేవలు

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ బస్సుల్లో ఇలా నియోజకవర్గం ప్రజలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. దీంతో మంగళగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మంత్రి లోకేష్ మెగా ఇంజనీరింగ్ సంస్థను ఒప్పించి సీఎస్సార్ నిధుల నుంచి బస్సులను సమకూరేలా చేశారు. దీంతో మెగా సంస్థ 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్రా 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను ఇచ్చింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒకసారి ఛార్జీతో 150 కిలోమీటర్ల వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ , రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి.

# పన్నులు తగ్గించాలని కోరవద్దు

ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోరతారని, ఇది మనుషుల తత్వమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన అన్నారు.పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యానించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు.లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో సంచలన తీర్పు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓ పరువు హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ప్రణయ్ హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ఏ1 మారుతీ రావు గతంలో ఆత్మహత్య చేసుకోగా, ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పిచ్చింది. ఈ కేసులో మిగతా నిందితులకు జీవిత ఖైదు విధించారు. హార్ట్ పెషేంట్స్ అని, కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగోలేదని, చిన్న పిల్లలు ఉన్నారని.. శిక్ష తగ్గించాలని నేరస్తులు న్యాయమూర్తిని వేడుకున్నారు. కానీ కేసు తీవ్రతను పరిశీలించిన న్యాయమూర్తి ఏ2కు ఉరిశిక్ష, ఏ3 నుంచి ఏ8 నేరస్తులకు జీవిత ఖైదు శిక్ష వేశారు.

**- కులాంతర వివాహం చేసుకున్నాడని హత్య**

తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కోపంతో మిర్యాలగూడకు చెందిన మారుతీరావు తన అల్లుడు ప్రణయ్ ను దారుణంగా హత్య చేయించాడు. ఇంటర్ క్యాస్ట్ మ్యారేజీ తరువాత ఈ జంట రీల్స్, సోషల్ మీడియాలో పోస్టులతో మారుతీరావు కుటుంబం మరింత కుంగిపోయింది. అమృతది వైశ్య సామాజికవర్గం కాగా, ప్రణయ్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు. దాంతో మిర్యాలగూడకు చెందిన మారుతీరావు అల్లుడు ప్రణయ్ ని పరువు హత్యకు ప్లాన్ చేశాడు. సుపారీ ఇచ్చి మరీ అల్లుడు ప్రణయ్ ను పరువుహత్య చేయించడం అప్పట్లో కలకలం రేపింది. దాదాపు 5 ఐదేళ్లకు పైగా విచారణ అనంతరం సోమవారం నాడు నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు నిందితులకు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసు దర్యాప్తు అధికారిగా అప్పటి నల్గొండ ఎస్పీగా ఏవీ రంగనాథ్ ఉన్నారు. ఇన్నేళ్ల తరువాత ప్రణయ్ హత్య కేసులో తీర్పు రావడం సంతోషంగా ఉందన్నారు.

**- సుపారీ ఇచ్చి మరీ దారుణం..**

గర్భంతో ఉన్న అమృత తన భర్త ప్రణయ్, అత్త ప్రేమలతో కలిసి మిర్యాలగూడలోని ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకుని, తిరిగి వెళ్తున్నారు. ఓ దుండగుడు వెనుక నుంచి ప్రణయ్ పై కత్తితో అటాక్ చేసి, విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో ప్రణయ్ అక్కడే చనిపోయాడు. 2018 సెప్టెంబర్ 14న మారుతీ రావు తన అల్లుడు ప్రణయ్‌ను హత్య చేయించాడు. ప్రణయ్ హత్యపై కేసు నమోదు చేసుకున్న మిర్యాలగూడ పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో అమృత తండ్రి మారుతీ రావు ప్రధాన నిందితుడు కావడంతో ఏ1గా ఉన్నాడు. సుభాష్‌కుమార్ శర్మ ఏ2, అస్గర్ అలీ ఏ3, బారీ ఏ4, కరీం ఏ5, శ్రవణ్‌కుమార్ ఏ6, శివ ఏ7, నిజాం ఏ8గా ఉన్నారు. పోలీసులు 2019లో ప్రణయ్ హత్యపై ఛార్జిషీటు దాఖలు చేశారు. ఐదేళ్లకు పైగా వాదనలు ముగిశాయి. 302, 120, 109, 1989 సెక్షన్ ఐపీసీ, ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష ఖరారు చేశారు.

**- 2020లో ఏ1 ఆత్మహత్య..**

ఏ1 మారుతీరావు 2020లో హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఆత్మహత్య చేసుకున్నారు. ఓవైపు అల్లుడ్ని చంపాడని కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడం, మరోవైపు కుమార్తె అమృత, ఆమె అత్తామామలు చేస్తున్న కామెంట్లతో మనోవేదనకు గురై బలవన్మరణం చెందారు. ఏ2 సుభాష్ కు బెయిల్ రాకపోవడంతో జైల్లోనే ఉన్నాడు. మరో నిందితుడు అస్గర్ అలీ మరో కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. మిగతా నిందితులు బెయిల్ రావడంతో బయటకు వచ్చారు.

# బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు

ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పోటీ పరీక్షల ఫలితాలకు, రిజర్వేషన్లకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. మంద కృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని గుర్తించాలని సూచించారు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీకి వెళతామని, నిధుల కోసం వెళితే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు.

# తెలంగాణ సర్కార్ కు జాక్ పాట్

తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే కోర్టు వివాదాల నుంచి బయటపడ్డ నాలుగు వందల ఎకరాల భూముల ద్వారా భారీ స్థాయిలో ఆదాయం సమకూర్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**- బంగారం లాంటి ఛాన్స్**

గచ్చిబౌలికి అనుకుని ఉన్న కంచగచ్చిబౌలిలో ఈ ఖరీదైన వందల ఎకరాల భూములు ఉన్నాయి. నేరుగా వేలం వేస్తే ఎంత వస్తుందో క్లారిటీ లేదుకానీ, అభివృద్ధి చేసి గజాల లెక్కన అమ్మితే వందల కోట్లు దక్కుతాయి. అందుకే ప్రభుత్వం ఈ బంగారంలాంటి భూములపై ఓ నిర్ణయానికి వచ్చి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇలా చేయడం వల్ల కనీసం, తక్కువలో తక్కువ నలభైవేల కోట్లు వస్తాయని అంచనా వేస్తోంది.

**- గచ్చిబౌలిలో అతి పెద్ద కాలనీ**

నిజానికి ఈ భూముల్ని తాకట్టు పెట్టేసి ఇప్పటికే అప్పులు తీసుకున్నారు. అమ్మేసి ఆ అప్పులు తీర్చడంతోపాటు ఇంకా పలు పథకాల కోసం నిధులు అందుబాటులోకి వస్తాయి. అయితే భూముల అమ్మకం అంటేనే అనేక న్యాయపరమైన వివాదాలు వస్తాయి. అడ్డుకునేందుకు చాలా మంది పిటిషన్లు వేస్తారు. ఈ భూములు అమ్మాలంటే అదే జరుగుతుంది. వీటన్నింటినీ అధిగమించి అమ్మగలిగితే గచ్చిబౌలి ప్రాంతంలో మరో అతి పెద్ద కాలనీ ఏర్పడుతుంది. రియల్ ఎస్టేట్ సంస్థలు ఈ భూముల్ని కొనేందుకు పోటీపడే అవకాశం ఉంది. అయితే నేరుగా ప్రజలు కూడా పోటీ పడేలా ప్లాట్ల రూపంలో చేసి అమ్మితే ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే లెక్కలేసుకుంటోందట. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలోనే ఈ భూముల వేలం చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం కన్సల్టెన్సీల నియామకం కోసం యాక్షన్‌లో దిగినట్లు సమాచారం.

కన్సల్టెన్సీల నియామకం జరిగిన తరువాత, నిపుణుల అభిప్రాయం తీసుకోవడంతోపాటు కోర్టు నుంచి ఎటువంటి చిక్కులు రాకుండా,ప్రభుత్వం బదనాం కాకుండా ఈ ఖరీదైన భూముల అమ్మకం లేదా లీజు విషయంలో ముందుకు వెళ్లే అవకాశాలున్నాయి. ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చే వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పుడు ఈ అవకాశం రావడంతో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతోపాటు, వచ్చే ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగించడం ద్వారా కొంతవరకూ లబ్ధిదారులకు మేలు జరుగుతుంది ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తే రద్దు చేస్తాం

మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల నుండి అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని అన్నారు. అర్హులైన వారికి ఇళ్లను కేటాయించడంలో పకడ్బందీగా వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దరఖాస్తులు చేసినప్పుడే అర్హతలు నిర్ధారించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వలేదన్న ఫిర్యాదు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కోనసీమ జనసేనపార్టీకి గుండెకాయ

**అమలాపురం** కోనసీమ జపసేనపార్టీకి గుండెకాయలాంటిదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పార్టీ నిర్మాణం అనేది ఒక్కరోజులో జరిగేది కాదు. పచ్చని కోనసీమలో కులాల మధ్య చిచ్చుపెట్టి అమాయకులను కేసులలో ఇరికించిది గత ప్రభుత్వం. గత మాజీ మంత్రి విస్వరూప్ నాకు మంచి మిత్రుడు అలాంటి వ్యక్తి ఇంటి పై దాడి చేసి నిప్పుపెట్టడం దారుణం. రాజకీయాల్లో ప్రక్షాళన జరగాలి వైసిపి పార్టీ ఉండకూడదు. చిన్న చిన్న సమస్యలు ఎ పార్టీలో నైనా ఉంటాయి. మన జనసేన పార్టీ కి జనసమీకరణ అవసరం లేదు వ్యక్తి గతంగా వస్తారు. రైతాంగం కష్టం చూసి 5కోట్ల రూపాయల సొంత డబ్బు కౌలురైతులకు అందించిన వ్యక్తి పవన్ కళ్యాణ్. వైసిపి ప్రభుత్వం రైతులకు1674 కోట్ల రూపాయలు మోసంచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక నెలలోనే రైతులకు న్యాయం చేసాము. పల్లెపండుగ కార్యక్రమంలో 3300 సిమెంట్ రోడ్లు గ్రామాల్లో వేసింది పవన్ కళ్యాణ్.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేట్ పరం కాకుండా ప్రధాన మంత్రి మోడీ తో మాట్లాడి కాపాడింది పవన్ కళ్యాణ్ అని అన్నారు.

## మునిసినల్ అధికారులపై
# ఎమ్మెల్యే మండిపాటు

**నరసాపురం** నరసాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సోమవారం మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం పట్టణంలోని అన్ని వార్డులు నాయకర్ తనిఖీ చేసి అనంతరం మున్సిపల్ వర్కర్ల అధికారుల పనితీరును అసంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులపై మండిపడ్డారు.

ఒక సందర్భంలో మునిసిపల్ అధికారులు సరైన విధంగా పనిచేయకపోతే వెళ్లిపోవాలని లేకపోతే అధికారులు మార్చవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 2026 మార్చికి తుడా టవర్స్
# నిర్మాణం పూర్తి అవుతుంది

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**

**- తుడా టవర్స్ వేలం కు విశేష స్పందన**

**- ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**



తిరుపతి నగరంలోని ఆర్సీ రోడ్డులో నిర్మిస్తున్న తుడా టవర్స్ 2026 మార్చి నాటికి నిర్మాణం పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఉదయం తుడా టవర్స్ నిర్మాణ పనులను అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయల చెరువు రోడ్డులోని అన్నమయ్య కూడలి సమీపంలో 3.60 ఎకరాల్లో తుడా టవర్స్ ను 345 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు. 2026 మార్చికి తుడా టవర్స్ నిర్మాణం పూర్తి చేస్థామని అన్నారు. 245 రెసిడెన్షియల్ ఫ్లాట్స్ తో పాటు కమర్షియల్ ఫ్లాట్స్ ను అధునాతన సాంకేతికతో నిర్మిస్తున్నామని అన్నారు. నాణ్యమైన మెటీరియల్ ను వినియోగిస్తున్నామని అన్నారు. తుడా టవర్స్ ఫ్లాట్స్ వేలం ఈ నెల 8వ తేది ప్రారంభమై 12 వ తేది తో ముగుస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరిన్ని టవర్స్ నిర్మించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్ ఫ్లాట్స్ కోసం చేస్తున్న వేలానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. ప్రజలు వీక్షించేందుకు వీలుగా మోడల్ ఫ్లాట్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు. నగరంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునిక్రిష్ణ, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ.రాజు, తదితరులు ఉన్నారు.

## కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై
# అధిక నిధులు కేటాయించాలి




**దేవనకొండ** దేవనకొండ:- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు కేటాయించిన అరకొర నిధుల కేటాయింపు వల్ల జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు ఆరోపించారు. సోమవారం సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల నాయకులు బి.యెస్.అబ్బాస్ అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు, వలసలు నివారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా కర్నూలు జిల్లా నమోదు కావడం చాలా ప్రమాదకరంగా ఉందన్నారు.ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి కాలువలకు , జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందన్నారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుందన్నారు. బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయమన్నారు. కే.సీ. కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ కు బడ్జెట్లో గుండు సున్న చుట్టారని తెలిపారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు వీరాంజనేయులు, మహబూబ్ బాషా, కోదండ, శంకర్, రహమతుల్లా, శేఖర్, విజయ్, రామాంజనేయులు, దస్తగిరి, భాస్కర్, వీరేష్, కోదండ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# సప్లైయ్ తో సంపాదన లేదు.?

# “ఐపితో ఆగం ఆగం”

- ఏఎంసీ నిర్లక్ష్యం,సప్లైలకు నిలయాలుగా మార్కెట్
- బోయిన్ పల్లి మార్కెట్లో రాత్రి పూట సప్లైల హల్ చల్
- తాడు బొంగరం లేని వాళ్లకి ఆసర ఇస్తుంది ఎవరు.?
- వీళ్ల వల్ల డ్రైనేజీ పై ఓవర్ లోడ్ వంటావార్పు,నివాసం యార్డులో,వింతలు చూస్తున్న అధికారులు
- అధికారికంగా దుకాణం లేదు,తక్ పట్టి అంతకన్నా లేదు. ఏ ధైర్యంతో మార్కెట్లో కొన్నేళ్లుగా వ్యాపారం చేస్తున్నారు
- అవగాహన రాహిత్యంతో వ్యాపారం,మాల్స్ తో ఒప్పందం తలకిందులు, అంతర్గత పోటీ, చివరకు
- పద్దులు రాక, సెట్లకు సమాధానం చెప్పలేక ఐపి పెడుతూ,చిరాస్థులు విక్రయించిన తీరని అప్పులు.?
- బోయిన్ పల్లి మార్కెట్లో గత పదేళ్లల్లో ముప్పై శాతం మంది
- అప్పులపాలై, ఐపిలు పెట్టుకొని షాపులు సైతం వదిలేసుకున్న వైనం
- లోలోపల జరుగుతున్న తతంగాన్ని ఎవ్వరూ పట్టించుకోక పోవడమే ఓ కారణం
- గతంలో బకాయిలు చెల్లించలేక ఆత్మహత్య చేసుకున్న దాఖలాలు లేకపోలేవు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో అన్ని వింతలే! తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ట్రేడర్లకి లైసెన్స్ లు జారీ చేసింది కేవలం రైతన్నల సరుకు విక్రయించి, మార్కెట్ ఫీజు చెల్లించాలి.బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో 2001 డిసెంబర్ 21 నా “175” దుకాణాలకు ఓనర్ షిప్ కల్గిన లైసెన్స్ లను జారీ చేశారు. గత రెండున్నర దశాబ్దాల కాలం పాటు కమిషన్ ఏజెంట్లు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతూ, మార్కెటింగ్ శాఖకు ఏటా కోట్లల్లో మార్కెట్ ఫీజు చెల్లించడం గమనార్హం. అలాంటి కూరగాయల మార్కెట్లో సప్లైయ్ పేరుతో మకాం వేసి పలువురికి ఉద్యోగాలు కల్పిస్తూ, రేయ్ పగళ్లు కూరగాయలను గ్రేడింగ్ చేసి నాణ్యమైన తాజా కూరగాయలను పేరు గాంచిన మాల్స్ కి తరలిస్తారు. నాసిరకం ఉన్నవి చిన్న చిన్న దుకాణాలకు సరఫరా చేస్తారు. ఇదిలా ఉంటే పాచి పొయ్యి,కుల్లిన కూరగాయలను చెత్త కుప్పలకు కేంద్రం అవుతున్నాయి.వందల టన్నుల్లో ఉండే సరుకు కొనుగోలు చేసి గ్రేడింగ్ ప్రక్రియ మార్కెట్లోనే మొదలు పెడుతారు,వాస్తవానికి కూరగాయల గ్రేడింగ్ విధానం మార్కెట్లో నిషేధం.మరో విషయం ఏమిటంటే సప్లైయ్ వ్యవస్థ మార్కెటింగ్ చట్టానికి వ్యతిరేకంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించడం నేరం ! ఈ మాధ్యనే కొంతమంది రైతులకు ఫలానా షాపు పేరుతో సరుకు కొనుగోలు చేసి కుచ్చుటోపి పెట్టిన దాఖలాలు లేకపోలేవు. బోయిన్ పల్లి మార్కెట్ లో జరుగుతున్న ఈ లోలోపల తతంగం మార్కెట్ అధికారులకు తెలియదా లేక తెలిసి తెలియకుండా వ్యవహరిస్తున్నారా అన్నది ప్రశ్నగా మారుతుంది.గతంలో సప్లైయ్ విధానం పేరిట వ్యాపారం నిర్వహించిన వ్యక్తులు అప్పులు కట్టలేక, ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అందరికీ తెలిసిందే.కొంతమంది అయితే దివాలా తీసిన విషయం కూడ అందరికి తెలుసు.మరి కొందరు అయితే పెద్దమనిషులసహాయ సహకారాలుతో సెటిల్ చేసుకొని శేష జీవితాన్ని ప్రశాంతంగా గడుపుతున్నారు. అసలు గుట్టు పెరుమాళ్ కే తెలుసు: బోయిన్ పల్లి మార్కెట్ లో వందకు పైగా ఉన్న దుకాణాల్లో కొంతమంది మాత్రమే వ్యాపారం లక్షల్లో నిర్వహిస్తుంటారు.వారిలో కొందరు రైతు సరుకును ఖరీదారులకు విక్రయిస్తూ, మిగిలిన పంట సప్లైయ్ దారులకు కట్టపెడుతారు. అలా విక్రయించిన కూరగాయల పద్దు పెరిగి చాంతాడంత అయ్యే సరికి ఇద్దరి మధ్యలో గొడవకు దారితీయడమే కాకుండా వ్యక్తి గత జీవితంలో తొంగి చూసేవరకు దారి తీస్తుంది.ఇలాంటి తతంగాలు మార్కెట్ బయట చేయాల్సిన విషయం తెలిసినా కూడా వ్యవసాయ చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికార యంత్రాంగం నిమ్మకు నిరెత్తన్నట్లు వ్యవహరించడం పలు





అనుమానాలకు దారి తీస్తుంది.అసలే నూతన కమిటీ చిత్త శు

ద్ధితో, నిబద్ధతతో దూకుడుగా వ్యవహరిస్తున్న సమయంలో ఇలాంటి తాడు బొంగరం లేని వ్యాపారస్తుల పై చర్యలు ఏవిధంగా ఉంటాయో ఎదురు చూడాల్సిందే ! మరో కొత్త విషయం ఏమిటంటే సప్లైయ్ నిర్వాహకులు కార్మికుల కోసం మార్కెటింగ్ శాఖ లైసెన్స్ దారులకు అందజేసిన దుకాణాలపై అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారు. రాత్రిపూట పదుల సంఖ్యలో ఉండే వ్యక్తులు మద్యం సేవించి, చిన్నపాటి ఆనంద కేరింతలతో చిందులు వేస్తారు. మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రేపు జరగరానిది ఏమైనా సంఘటన చోటు చేసుకుంటే దానికి ఎవరు బాధ్యులు .ఇలాంటి రైతు వేదికలు అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని చేబుతున్నాయి కొన్ని సంఘటనలు. ఇప్పటికైనా అధికారులు, కమిటీ సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సాంప్రదాయ వైద్యానికి మహర్దశ

## మూలికా వైద్యానికి విశ్వ ఆరోగ్య సంస్థ గుర్తింపు

తెలుగు రాష్ట్రాలను కాదు భారతదేశ వ్యాప్తంగా సాంప్రదాయ అనువంశిక మూలికా వైద్యులు లక్షల్లో ఉన్నారు.. అనాదిగా వనమూలికలతో వైద్యం చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తూ, వేలాది మందికి స్వస్థత చేకూరుస్తూ, మొండి వ్యాధులను కూడా నయం చేస్తూ, పారంపర్యాన్ని కాపాడుతూ, ప్రకృతికి మేలు చేస్తూ , పర్యావరణాన్నిరక్షిస్తూ.. జీవవైవిధ్యాన్ని కాపాడుతూ వస్తున్న వనమూలిక వైద్యులు, అనువంశిక వైద్యులకు ఒక శుభవార్త..! ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ మధ్య విడుదల చేసిన తాజా నివేదికలో డబ్ల్యూహెచ్ఓ ఏటా నమోదు చేసే వ్యాధి గణాంకాల నమోదులో భాగంగా ఐసిడి 11 లో భారతీయ సాంప్రదాయ వైద్యరీతులకు స్థానం కల్పించింది. దీనికి సంబంధించిన తాజా ఐసిడి 11 లో కొత్త మాడ్యూల్ ప్రవేశపెట్టారు దీంతో సంప్రదాయ వైద్యమైన మన పరంపర వైద్యానికి కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించినట్లు అయింది. సంప్రదాయ మూలికా వైద్యాన్ని గుర్తిస్తున్నట్లు ప్రకటించడం పరంపర ,అనువంశిక వైద్యులకు ఒక గొప్ప వరం లాంటిది ప్రపంచ ఆరోగ్య సంస్థ సాంప్రదాయ వైద్యాన్ని గుర్తించకుండా ఆధునిక మెడికల్ మాఫియా ఇంతకాలం అడ్డుకుంటూ వచ్చింది. కానీ ఆధునిక వైద్య విధానంలో ఇక వారి ఔషధాలు పని చేయకుండా అయిపోవడం, విపరీతమైన సైడ్ ఎఫెక్టు రావడం, మెడిసిన్ రెసిస్టెన్స్ పెరగడం, కొత్త కొత్త వ్యాధులు పుట్టుక రావడం, పరిమితమైన వారి కెమికల్ వైద్యానికి విషపూరిత వైద్యానికి పరిమితులు ఉండడం, పైగా ప్రతి ఒక్క ఆర్గాన్ ఏదో రకంగా ఆధునిక వైద్యానికి ప్రభావితమై కొత్త ప్రమాదాలు రావడం, ఖచ్చితంగా సైడ్ ఎఫెక్ట్స్ రావడం వల్ల, ప్రపంచ ప్రజలు విసిగి వేసారి పోయారు. సంపూర్ణమైన సైడ్ ఎఫెక్ట్ లేని వైద్య విధానాలు ఆసియా ఖండంలో అనేక ప్రాంతాల్లో ఉన్నాయి. చైనా కాంబోడియా శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్ ఇలాంటి కొన్ని దేశాల్లో సంప్రదాయ వైద్యము తన ఉనికిని కాపాడుకుంటూ వస్తున్న, భారత ఉపఖండంలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ అత్యద్భుతమైన వనమూలిక ఔషధాలతో వైద్యాలు చేస్తున్న ఎంతోమంది హెర్బల్ హీలర్స్ చాలామంది ఉన్నారు. వారి వారి వైద్యాల్ని ఏ విధంగా ప్రపంచం ముందుకు తీసుకురావాలో వారికి సరైన మార్గదర్శనం లేక, సరైన దారి తెలియక వారి వారి అద్భుత వైద్య విధానాలు నిదానంగా కనుమరుగవటం ప్రపంచ ఆరోగ్య ఆరోగ్యానికి ఒక పెను విపత్తు లాంటిదని చెప్పవచ్చు. ప్రకృతిలో లక్షలాది మొక్కలు ఉన్నాయి గుర్తించింది పది నుంచి 15% మాత్రమే ఇంకా గుర్తించాల్సింది అనేకము మిగిలి ఉంది, అనేకం మిగిలి ఉన్న అనంతమైన వృక్ష ఔషధాల్లో ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చు, కానీ దాని మూలాలు తెలిసిన పరంపర అనువంశిక జానపద వైద్యులు మాత్రమే వాటిని గుర్తించి సేకరించి శుద్ధి చేసి వారికి తెలిసిన పరిజ్ఞానంలో చేయ గలుగుతారు, కానీ వారిపై కొత్త కొత్త నిబంధనలతో లేదా ఆధునిక సైన్స్ చేసే విధ్వంసకర దాడుల వల్ల వారి దగ్గర ఉన్న వైద్య జ్ఞానాన్ని ప్రపంచానికి చెప్పలేకపోతున్నారు. దీన్ని ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి సునిసితంగా పరిశీలించి నిజాయితీగల మూలిక వైద్యులను గుర్తించి వారి ఔషధాలను స్వీకరించి ప్రపంచానికి నివేదించి వీలైతే పేటెంట్స్ ని కల్పించి, కొత్త ఔషధ ఆవిష్కరణలో సరికొత్త మార్గాన్ని అన్వేషించడంలో ముందుంటే ప్రపంచంలోనే ప్రతి వ్యాధికి భారతదేశం నుండే సరికొత్త ప్రాకృతిక సైడ్ ఎఫెక్ట్ లేని ఔషధం వస్తుందనేది జగమెరిగిన సత్యం నిత్యం..! పుస్తకాల్లో లేని విజ్ఞానం సైన్స్ ల్యాబ్ లో లేని జ్ఞానంవారు ప్రత్యక్షంగా ఇస్తున్న ఔషధవిజ్ఞానం క్షుణ్ణంగా అధ్యయనం చేసి దానిలో ఉండే అసలైన వైద్య జ్ఞానాన్ని బయటకు తీసి విశ్వానికి అందించే బాధ్యత ఆధునిక శాస్త్రవేత్తల పైన ప్రభుత్వం పైన ఉంది.. వైద్య జ్ఞానం కేవలం పుస్తకాలు, ల్యాబ్ లలో మాత్రమే కాకుండా .. పర్వత ప్రాంతాల్లో అడవుల్లో జానపద వైద్యంలో మూ లిక వైద్యులలో నిక్షిప్తమై ఉంది ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అంతరించిపోతున్న ఆ వైద్య జ్ఞానాన్ని మనం సేకరించి డాక్యుమెంట్ చేసి భావితరాలకు అందించాలి లేకుంటే అది అంతరించిపోతుంది..!వేల ఏళ్లుగా సనాతనంగా పరంపర్యంగా కాపాడుకుంటూ వస్తున్న ఈ పారంపర్య అనువంశిక మూలిక వైద్యం ఇక ప్రపంచానికి అందకుండా పోవడం బాధాకరం..! అందుకే ఎలాంటి విష రసాయనాలు వాడని స్వచ్ఛందంగా ప్రాకృతిక వనమూలికలతో వైద్యం చేసే వైద్యులని ప్రభుత్వం కచ్చితంగా గుర్తించాలి వారికి వీలైతే శిక్షణ ఇచ్చి మరింత చట్టపరమైన నియమ నిబంధనలు కాస్త సవరించి వారి జ్ఞానాన్ని బయటకు వచ్చే మాదిరిగా వారిని ప్రోత్సహించాలి తప్ప, వేధించకూడదు, హింసించ కూడదు దాడులు చేయకూడదు ప్రతి రంగంలో కొందరు దొంగలు ఉంటారు అంత మాత్రం చేత ఆ వ్యవస్థని మనం నిర్వీర్యం చేయడము అత్యంత ప్రమాదకరం.. మోసపూరితమైన అవాంఛనీయమైన వి ఏవైనా ఉంటే పక్కన పెట్టి అద్భుతమైన వైద్యుల్ని వైద్యరీతుల్నీ తప్పకుండా గుర్తించి పరిరక్షించాలి. దానితో ప్రపంచానికే కాదు మానవాళికి ఎంతో గొప్ప మేలు జరుగుతుంది. ఎందుకో దీని గురించి ప్రభుత్వం గానీ ప్రజాప్రతినిధులు గాని విజ్ఞాన సంస్థలు గాని అత్యంత సీరియస్ గా దృష్టి సారించడం లేదు. ఎందుకంటే వారికి మీకు చెప్పే వైజ్ఞానిక మాధ్యమం లేకపోవడం వల్లనేమో, వాలంటరీగా వారికి సహకరించి వారి జ్ఞానాన్ని వెలుగులోకి తీసుకువచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. అనేక రకాల వైద్య సంఘాలు ఉన్నప్పటికిని, కొన్ని రకాల ప్రభుత్వ కఠిన నియమాలను కారణంగా ముందుకు వెళ్లలేకపోతున్నాయి.. పాతకాలంనాటి చట్టాలు సవరణ చేయకుండా ఈ ప్రాచీన వైద్య జ్ఞానాన్ని వెలికి తీయడం సవాల్ గా మారింది .. తప్పకుండా ఇప్పుడిప్పుడే ఎంతో చైతన్యవంతులైతున్న సాంప్రదాయ వైద్యులు అనువంశిక వైద్యులు ముఖ్యంగా మూ లిక వైద్యులు సంఘటితమై ప్రభుత్వానికి ఆయుష్ కి ఇంకా ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టికి సరైన విధంగా తీసుకెళ్లగలిగితే ఇక ప్రపంచమంతా భారతీయ సాంప్రదాయ వైద్యాలు అందుబాటులోకి వస్తాయి ప్రతి సాంప్రదాయమూలికా వైద్యులు సగౌరవంగా వైద్యం చేసుకుంటూ వైద్యాన్ని మరింత ముందుకుగా తీసుకెళ్లడం సాధ్యమవుతుంది.. దాంతో పర్యావరణానికి మేలు జరుగుతుంది, ప్రకృతికి మేలు జరుగుతుంది, మొక్కలు పెంచడానికి



వీలవుతుంది జీవవైవిధ్యం కాపాడబడుతుంది, భారతీయ సంపద పెరుగుతుంది, ప్రతి గ్రామంలో వైద్యులకు ఉపాధి లభిస్తుంది, తద్వారా దేశం ఒక ఉన్నత స్థితికి, ఆర్థిక ప్రగతిలో కూడా చేరుతుంది.. ఒక్కో ఆయుర్వేద కంపెనీలు వందల కోట్ల ఇంకా వేలకోట్ల టర్నోవర్లు చేస్తూ వాళ్ళ సంస్థల్ని నడిపించుకుంటున్నారు ఎంతో జ్ఞానం ఉన్న ప్రాచీన వైద్యులు వారి వారి ఔషధాల విక్రయానికి సరైన వేదిక కల్పిస్తే వారు కూడా ఆర్థికంగా ఎంతో ముందుకు వెళ్తారు దానికి సంబంధించిన పూర్తి సమాచారం వరకు తెలియదు తెలిసిన అనేక నియమాలు నిబంధనలు అడ్డంకుగా ఉంటాయి, వాటిని సవరించి సరళము చేసి సాంప్రదాయ వైద్యుల్ని గుర్తించేదాకా మేము పోరాడుతూనే ఉంటాం దయచేసి మా వేదనను అర్థం చేసుకొని ఇకనైనా ఇప్పటికైనా ఆధునిక మెడికల్ మాఫియా మమ్మల్ని అవమానించకుండా మా వైద్య రీతుల్ని అధ్యయనం చేసి మీరు కూడా ఉపయోగించండి ప్రపంచం బాగుపడుతుంది దీంతో భారతీయ సాంప్రదాయ అనువంశిక మూ లిక వైద్యం విశ్వవ్యాప్తమౌతుంది..



జై ఆయుర్వేదం.
సింహాచలం లక్ష్మణ స్వామి,
అనువంశిక మూలిక వైద్యుల వేదిక ,
హైదరాబాద్
ఫోన్ నెం: 9908 289 830

## రాశిగా పోసిన మిర్చికి మంట

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం చెప్తున్నారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు పురుషోత్తం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం.. సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి..ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## తీర్పు కనువిప్పు కావాలి

**నల్గొండ :** ప్రణయ్ కేసులో తీర్పుతో 2 కుటుంబాల్లో భావోద్వేగం నెలకొంది. కొడుకుని తలుచుకుని ప్రణయ్ తల్లిదండ్రుల కన్నీరు పెట్టుకున్నారు. మిర్యాలగూడలో ప్రణయ్ సమాధి దగ్గర పేరెంట్స్ నివాళులు అర్పించారు. హత్య కేసులో అమృత బాబాయ్ శ్రవణ్‌కి జీవితఖైదు విధించింది కోర్టు. శిక్ష పడడానికి అమృతే కారణమంటూ శ్రవణ్ భార్యాపిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. ప్రణయ్ కేసు సమాజానికి గుణపాఠం కావాలని అటు పోలీసులు చెప్పారు. రెండు కుటుంబాలు నష్టపోయాయని నాటి ఎస్పీ రంగనాథ్ తెలిపారుకోర్టు తీర్పు తర్వాత ప్రణయ్ తండ్రి బాలస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తీర్పు నేరస్తులకు కనువిప్పు కావాలన్నారు బాలస్వామి.

కులం పేరుతో కన్నకూతుళ్లను చంపేవారికి ఈ తీర్పు కనువిప్పు కావాలని చెప్పారు. ప్రణయ్ హత్య తర్వాత తాము చాలా నష్టపోయామని బాలస్వామి చెప్పారు. తమకు కొడుకు లేకుండా పోయాడు.. అమృతకు తండ్రిలేకుండా పోయాడు.. అమృత తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.. న్యాయం కోసం ఆరున్నరేళ్లు ఎదురుచూశామని బాలస్వామి భావోద్వేగం చెందారు.2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో ప్రణయ్ దారుణ హత్యకు గురయ్యాడు. అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘటన సంచలనం రేపింది. 2018లో అమృత, ప్రణయ్‌లు కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. కూతురు కులాంతర ప్రేమ వివాహం ఇష్టం లేని తండ్రి మారుతి రావు సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను హత్య చేయించాడు. ప్రణయ్ తండ్రి బాలస్వామి ఫిర్యాదుతో 8 మందిపై కేసు నమోదైంది. 2019 జూన్ 12న పోలీసులు 1600 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఐదేళ్ల 9 నెలల పాటు విచారణ సాగింది. కేసు విచారణలో ఉండగానే ఏ1 నిందితుడు అమృత తండ్రి మారుతీరావు 2020 మార్చి 7న హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు.

## ఏప్రిల్ 5 నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు

**కడప :** ఏప్రిల్ 5 నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఏప్రిల్ 11న సీతారాముల కల్యాణం ఉంటుందని తెలిపారు. ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు అందజేస్తారని వివరించారు.

సీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు.శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణానికి భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల తాకిడికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ మరియు పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం రోజున ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగ రాదని, అవసరమైన జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు, వేసవి నేపథ్యంలో అగ్ని మాపక శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆహ్వానం పత్రికలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తులకు సేవలు అందించేందుకు అవసరమైన శ్రీవారి సేవకులను ఏర్పాటు చేయాలని, భక్తులను ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని కోరారు. అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. శాఖలవారీగా అధికారులు చేయనున్న పనులను ఛైర్మన్ కు నివేదించారు. అంతకు ముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి ఛైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు.

### చంద్రబాబు నాయుడు బాటలోనే

## మేమంతా నడుచుకుంటాం

**పిఠాపురం** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు బాటలోనే మేమంతా నడుచుకుంటాం. ఎమ్మెల్సీ సీటు విషయంలో పార్టీ ఇబ్బందులను నేను అర్థం చేసుకున్నాను. గ్రామస్థాయిలో పదవులు ఇచ్చేటప్పుడే ఎన్నో ఆటంకాలు వస్తుంటాయి, అటువంటిది రాష్ట్రస్థాయిలో తక్కువ ఉన్న ఎమ్మెల్సీ సీట్లను సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని కేటాయింపు చేయడంలో ఇబ్బందికర పరిస్థితి ఉంటుంది. చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి పూర్తిగా సహకారాన్ని అందిస్తామని అన్నారు. కార్యకర్తలంతా సంయమనంతో పార్టీని ముందుకు నడిపించాలని అన్నారు.

## ఈ నెల 12వ తేదీన జరిగే యువత పోరు

**- పోస్టర్ రిలీజ్ చేసిన మాజీమంత్రి అమర్నాథ్, పార్టీ నేతలు**

**విశాఖపట్నం** వైకాపా ఆధ్వర్యంలో ఈ నెల 12 న జరిచే యువత పోరు కార్యాక్రమంపై పోస్టరు ను మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం విడుదల చేసారు. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్సీపీ చేపట్టిన రైతు పోరు బాట, విద్యుత్ చార్జీలు నిరసన కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. అదే తరహాలో ఈ నెల 12 యువత పోరు కార్యక్రమం జరుగుతుంది.అన్ని జిల్లా కేంద్రాల్లో యువత తరుపున వైఎస్ఆర్సీపీ పోరాటం చేస్తుంది. విద్యార్థుల భవిష్యత్ కోసం ఫీజ్ రియంబర్స్ మెంట్ పథకాన్ని దివంగత వైఎస్ఆర్ ప్రవేశ పెట్టారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4000 కోట్లు బకాయిలు పెట్టింది. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. వైఎస్ జగన్ హయాంలో 17 మెడికల్ కాలేజీలు మంజూరయ్యాయి. మెడికల్ కాలేజీల ప్రవేటికరణను కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. ఈ మూడు అంశాల యువత పోరు కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

### వాహనాలు నిలపకుండా

## గస్తీ తీవ్రతరం

**ఏలూరు** సోమవారం ఉదయం ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపు తప్పి తిరగబడిన ఘటనలో 12 మంది ప్రయాణికులకు గాయాలు అయిన విషయం తెలిసిందే. ఘటనపై స్పందించిన ఏలూరు రోడ్ సేఫ్టీ మొబైల్ సిబ్బంది, ఏలూరు రూరల్ ఎస్సై శ్రీ దుర్గ ప్రసాద్ , ఏలూరు వన్ టౌన్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు , పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వెంటనే ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందించారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదానికి గల కారణాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు మరియు ఆదేశాలు జారీచేశారు. రహదారుల పై వాహనాలను నిలిపివేయకుండా గస్తీలు నిర్వహణ, అన్ని ప్రాంతాలలో సరైన లైటింగ్ ఏర్పాటు చేయించడం, రోడ్ ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి నేషనల్ హైవే అథారిటీతో చర్చించడం, ప్రయాణికుల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవడం. రహదారిపై ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అయన ఆదేశించారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ తో పాటుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు , డిటిసి షేక్ కరీం , నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్ , డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ బ్యూరో కానిస్టేబుల్ మధు ఇతర డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతం పై యుద్ధం ప్రకటించాలి

**- ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ భూతం పై ప్రజలందరూ యుద్ధం ప్రకటించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి పిలుపునిచ్చారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల జీరో అవర్ లో ప్లాస్టిక్ నిషేధం విధించిన నిబంధనలను గట్టిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన జరిగే దుష్పరిణామాలు మనందరికీ తెలుసు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాలువలు అన్ని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఉన్నాయి. అని అన్నారు. ప్లాస్టిక్ నివారణ మున్సిపల్ కార్మికులకు పెద్ద సవాలుగా మారింది. పాలిథిన్ ప్లాస్టిక్ పై నిషేధం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం దోపిడిలో మునిగి తేలి, ప్లాస్టిక్ అమలును గాలికి వదిలివేసింది. అని అన్నారు. దీని వలన సమాజంలో ఈ ప్లాస్టిక్ వాడకం మన జీవితంలో భాగం అయిపోయింది. ఆహార పదార్థాలు మొదలు దుస్తులు, ఆటబొమ్మలు, పరికరాల వంటి వాటి తయారీలోనూ ప్లాస్టిక్ ని వాడుతున్నారు. ఇష్టానుసారం ప్లాస్టిక్ ను ఉపయోగించి, రోడ్ల మీద పడవేయటం వలన నోరులేని మూగాజీవాలు అవి తిని మరణిస్తున్నాయి అని అన్నారు. ప్లాస్టిక్ కాలువల్లో చేరి వాటి ప్రవాహానికి అడ్డుగా మారి, దోమలు వంటివి చేరి ప్రజల ఆరోగ్యానికి హాని చేయాటమే కాకుండా, వర్షాకాలంలో వరదలకు కారణం అవుతున్నాయి. ఇప్పటికే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా పెట్టుకొని, ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో కార్యక్రమం పెట్టుకొని వెళ్తున్నాము అని తెలిపారు. అదే స్పూర్తితో ఈ ప్లాస్టిక్ భూతాన్ని అంచలంచలుగా ప్లాస్టిక్ ను నిషేధించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా మనము పయనించేలా ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ సందర్భంగా తెలిపారు.

## బోయినపల్లి డివిజన్లో విస్తృత పర్యటన: బండి రమేష్



**ఓల్డ్ బోయిన్ పల్లి( ప్రశ్న న్యూస్ )** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని , ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో హస్మత్ పెట్ లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ విస్తృతంగా పర్యటించారు.స్థానిక నాయకులు ప్రస్తావించిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ముందుగా డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 1 లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలానికి గాను ప్రస్తుతం కేవలం రెండు ఎకరాలు మాత్రమే ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఎమ్మార్వో ఆర్డీవోలతో రమేష్ మాట్లాడారు.కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాల్సిందిగా సూచించారు.మిగిలిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు కమ్యూనిహాలు ఇతర అవసరాల కోసం కేటాయించాలని సూచించారు. వడ్డెర వడ్డెర బస్తి స్మశాన వాటికలో కనీస అవసరాలు అయిన బోరు, స్నానాలగది ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఈకి సూచించారు. అనంతర అంజయ్య నగర్ లో ఖాళీగా ఉన్న 2వేల గజాల స్థలం నో కబ్జా కాకుండా కాంపౌండ్ వాల్ కట్టడం జరుగుతుంది. ఆంజనేయ నగర్ లో సర్వేనెంబర్ 57 లో ఉన్న స్థలంలో యాదవ సోదరులకు మల్లన్న దేవాలయం నిర్మించాలని స్థానికులు కోరడం జరిగింది .ఆయా సమస్యల పరిష్కారం కోసం రమేష్, సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం, లక్ష్మయ్య, అంజద్, విజయలక్ష్మి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి.

**- విజయనగరం ఎస్పీ వకుల్ జిందల్**

**- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి,**

**వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ వకుల్ జిందల్**



**విజయనగరం( ప్రశ్న న్యూస్ )** పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని ఎస్పీ వకుల్ జిందల్, సోమవారం నాడు నిర్వహించారు. పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 37 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 11, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, మోసాలకు పాల్పడినట్లు 10, ఇతర అంశాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ సి పి ఐ భారత విప్లవ

# కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**చంద్రగిరి (ప్రశ్న న్యూస్ )** మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు ఇంటి స్థలాలు కొరకు ఒంటరి మహిళ పెన్షన్ కొరకు వృద్ధాప్య పెన్షన్ కొరకు చంద్రగిరి టవర్ క్లాక్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీతో ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని ఆర్ సి పి ఐ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి బ్రాహ్మణ పట్టు బాలకృష్ణ అధ్యక్షతన ధర్నా జరిగింది. ధర్నాన్ని ఉద్దేశించి సత్యసాయి జిల్లా ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఆర్ సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ డాక్టర్ నాగన్న మాట్లాడుతూ చంద్రగిరి మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అలాగే జీవో నెంబర్ 319 ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ప్రతి కుటుంబానికి రెండున్నర ఎకరాల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలని ఒంటరి మహిళలకు పెన్షన్ వృద్ధాప్య పెన్షన్లు వికలాంగుల పెన్షన్ లు ఇవ్వాలని గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తల్లివందనం సౌభాగ్య లక్ష్మి అలాగే గ్రామీణ ప్రాంతాల వారికి మూడు సెంట్లు భూమి పట్టణ ప్రాంతాల వారికి రెండు సెంట్లు భూమిని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే సంవత్సరానికి 25 లక్షల పక్క ఇల్లు నిర్మించి పేదలకు ఇస్తామని హామీ ఇచ్చారు యూత్ ఉపాధి నిరుద్యోగ భృతి ఇలాగే అనేక వాగ్దానాలు చేశారు కానీ ఇప్పుడు హామీలను తుంగలో తొక్కేసి ఏమి పట్టనట్లు చూస్తున్నారు అది మంచి పద్ధతి కాదని ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేని పక్షం లో భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని అలాగే చంద్రగిరిలో స్వర్ణ ముఖి నది లో జెసిబి లు పెట్టి టిప్పర్లతో ట్రాక్టర్లతో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణా చేస్తుంటే అధికారులు పట్టించుకోవడంలేదని దీనివల్ల నీటిమట్టం తగ్గి రైతులు ఇబ్బందుల పాలవుతారని వీటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వెచ్చరించారు అలాగే దేశంలో 800 500 52 ఉపాధి జాబ్ కార్డులు కోల్పోయి కూలీలు బజార్ పాలయ్యారు అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్డులు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పిఎన్ఎస్ జిల్లా కార్యదర్శి బి సుజాత సహాయ కార్యదర్శి ఏ శశికళ రెడ్డి సిటీ కార్యదర్శి మురళి వెంకటేష్ ప్రసాద్ గంగమ్మ అనసూయమ్మ దేశమ్మ మధుర మీనాక్షి కనక నదియా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దృష్టికి కొల్లేరు సమస్య

## లోక్ సభ స్పీకర్ కు నివేదిక సమర్పించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు( ప్రశ్న న్యూస్) కొల్లేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు జరిగిన పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించారు. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి ఆధారపడి ఉందని, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉందని, దాదాపు 4 నుండి 5 లక్షల మంది ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ఆక్వాకల్చర్‌పై ఆధారపడి ఉన్నారని, తరచుగా ఈ ప్రాంతంలో తలెత్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు మునిగిపోయి, ప్రజల ఆర్థికంగా నష్టాలు చవిచూశారని స్పీకర్ కు ఎంపీ మహేష్ కుమార్ వివరించారు. 1975లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేపల తొట్టెల ఏర్పాటు ద్వారా 144 మత్స్యకారుల సొసైటీల స్థాపనకు అనుమతి ఇచ్చి, స్థానిక ప్రజలను ఆక్వాకల్చర్ వైపు మళ్లేలా చేసి జీవనోపాధి అభివృద్ధికి కేంద్రంగా కొల్లేరును నిలబెట్టిందని ఎంపీ నివేదికలో స్పష్టం చేశారు. 1999 సంవత్సరంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని సుమారు 77,000 ఎకరాలను వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిందని ఎంపీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. వన్యప్రాణుల అభయారణ్యంగా గుర్తించబడిన ప్రాంతంలో పాఠశాలలు, కళాశాలలు, శ్మశాన వాటికలు, రహదారి విస్తరణలు, దేవాలయాలు మరియు తాగునీటి వనరులతో సహా అవసరమైన కమ్యూనిటీ మౌలిక సదుపాయాల కోసం స్థలం అందుబాటులో లేకుండా పోయిందని, దీంతో పాటు ఇక్కడికి నిర్వాసితులు వలసబాట పట్టాల్సిన దుస్థితికి దారితీసిందని ఎంపీ పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభయారణ్యం నుండి ప్రైవేట్ జిరాయతి భూములు, అసైన్డ్ భూములను తొలగించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన రెండు తీర్మానాలను జాతీయ వన్యప్రాణి బోర్డు సమీక్షించి, బాధిత రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని ఎంపీ తెలిపారు. వారి జీవనోపాధిని కాపాడేందుకు అభయారణ్యం నుండి సుమారు 22,000 ఎకరాలను మినహాయించడాన్ని ఆమోదించిందని, 2019 భీమవరం ఎన్నికల ప్రచారంలో స్థానిక ప్రజలు ఈ క్లిష్ట సమస్యను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలమైన హామీ ఇచ్చారని ఎంపీ గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందని, దీని ఫలితంగా ఇక్కడి ప్రజలు నిరంతర న్యాయ పోరాటాలు చేస్తున్నారని, ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో క్షీణత వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిందని, సమస్యను పరిష్కరించడంలో సుదీర్ఘ జాప్యం వల్ల ఈ ప్రాంత ప్రజలకు అపారమైన ఆర్థిక ఇబ్బందులు, న్యాయపరమైన చిక్కులు, అనిశ్చితి ఏర్పడిందని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత రైతులు, ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో స్పీకర్ కు విన్నవించారు.

## ఏఎన్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో నాణ్యత లోపించిన మధ్యాహ్న భోజన పథకం

**- లింగాల నాగరాజు, డిస్ట్రిక్ట్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్**



**పాములపాడు( ప్రశ్న న్యూస్)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లోపించిందని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాములపాడు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం 12:30 గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్ మాట్లాడుతూ అన్నం చితికిపోయి విద్యార్థులు తినలేక పోతున్నారని కొంతమంది విద్యార్థులు ఇంటి నుండి క్యారియర్లు తెచ్చుకుంటున్నారన్నారు. మెను ప్రకారం కోడిగుడ్లు దాదాపుగా 50 గుడ్లు మిగిలాయని ఆరా తీయగా వంట ఏజెన్సీ వారు అధ్యాపకులు ముస్లిం పిల్లలు తినడం లేదని సమాధానం ఇచ్చారు. ముస్లిం పిల్లల పేరు మీద గుడ్లు ఎందుకు ఇస్తున్నారని అవి ఎక్కడ పోతున్నాయని ఆయన ప్రశ్నించారు. గతంలో డీఈఓ వంట ఏజెన్సీ పై వంటలు బాగాలేవని అసహనం వ్యక్తం చేసిన ఇప్పటికీ మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత పాటించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికంతటి కారణం ఎంఈఓ పరివేక్షణ లేకపోవడమేనని ఆయన అన్నారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తారని ఆయన హెచ్చరించారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తికి రిమాండ్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని రిమాండ్ తరలించిన సంఘటన సోమవారం మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ సి ఐ ఎం. నవనీత తెలివిన వివరాల ప్రకారం జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు గంజాయి తదితర నార్కోటిక్ మత్తు పదార్థాల రవాణా, అమ్మకం పైన మేడ్చల్ పారిశ్రామిక వాడ, విద్యా సంస్థల వద్ద నిఘా, పెట్రోలింగ్ తీవ్రతరం చేయడం జరిగిందని తెలిపారు .

కాగా సోమవారం ఉదయం ఎస్ ఐ రాఘువేశ్వరరావు, సిబ్బందితో కిస్టాపూర్ రోడ్ నందు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లా పులిమెట్టకి చెందిన సనురా సర్కార్ అనే వ్యక్తి వద్ద 3.5 కేజీల ఎండు గంజాయి లభించినట్లు తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి విచారణ చేయగా ఆ వ్యక్తి గత కొన్ని నెలలు మల్కన్ గిరి నుండి గంజాయిని అక్రమంగా అమంగా రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. ఈ కేసులో పాల్గొన్న సిబ్బందిని సీఐ నవనీత అభినందించారు.

# ఏజి & పి గ్యాస్ పైప్ లైన్ లపై తవ్వకాలు నిషేధం




**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** తిరుపతి లోని ఒటెరూ, అవిలలా, ఏజి అండ్ పి ప్రథమ్ ద్వారా వేయబడిన సహజ వాయువు పైప్ లైన్ ఇటీవల నీటి లైన్ కనెక్షన్ను అమర్చడానికి ప్రయత్నిస్తున్న ఇంటి యజమాని చేపట్టిన తవ్వకాల కారణముగా పాడైంది, తదితర ప్రాంతాల్లో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నాయని, దీనిపై అవగాహన లేని వ్యక్తులు గ్యాస్ పైప్ లైన్ పై తవ్వకాలను నిషేధిస్తున్నట్లు పరిశ్రమ యాజమాన్యం సోమవారం తెలియజేశారు. పైపులైన్ లపై తవ్వకాల కారణంగా గ్యాస్ లీక్ అయ్యి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం జరుగుతుందని పత్రికా ముఖంగా, అనౌన్స్మెంట్ ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పైపులైన్లపై జెసిబిలతో ఇతర యంత్రాలతో తవ్వకాలు చేపట్టే ముందు ఏజిపి యాజమాన్యానికి ముందుగా సమాచారం తెలియజేయాలన్నారు. పైపులైన్లపై తవ్వకాలు జరుపకూడదని హెచ్చరిస్తున్నప్పటికీ కొందరు వ్యక్తులు సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పైతవ్వకాలు జరిపి ఆస్తినష్టం కలిగించిన విషయం గా సదరు వ్యక్తుల పై ఏజిపి యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ కు అధికృత సంస్థ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ ద్వారా మీడియం డెన్సిటీ పాలిథీలిన్ సహజ వాయువు పైప్ లైన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పైప్ లైన్ లో జరిగిన నష్టాన్ని కంపెనీ త్వరగా పునరుద్దరించింది. గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్దంరించే లా చూసింది.దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా మర్మతులు చేపట్ట దలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999 ,9677110001 కు ముందుగా సమాచారం అందించి శిక్షా స్మృతి చట్టాలకు లోబడి సహకరించాలని ఏజీ %జ%పి గ్యాస్ యాజమాన్యం కోరారు.దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా మర్మతులు చేపట్ట దలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999,7200108123 కు ముందుగా సమాచారం అందించి శిక్షా స్మృతి చట్టాలకు లోబడి సహకరించాలని కోరారు.

## వీరభద్ర స్వామి ఊరేగింపు పై జరిగిన అన్యమతస్తుల దాడి పై ఖండన

**తిరుపతి విశ్వహిందూ పరిషత్ నిరసన కార్యక్రమం మద్దతు పలికిన భారతీయ జనతా పార్టీ**



**తిరుపతి (ప్రశ్న న్యూస్ )** ఆర్డిఓ ఆఫీస్ నందు విశ్వహిందూ పరిషత్ తిరుపతి వారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మరియు హిందూ సంఘాలు మద్దతు పలకడంతో భారీగా హిందూ బంధువులు అక్కడికి చేరుకొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నినాదాలు చేశారు. ఇటీవలే రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి ఊరేగింపు జరుగుతున్న సమయంలో అన్య మతస్తులు ఊరేగింపుకు నిరసనగా నినాదాలు చేస్తూ హిందువులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ తిరుపతి జిల్లా విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పిలుపు మేరకు చంద్రగిరి మండలం నుండి బిజెపి ముఖ్య నాయకులు హాజరవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూదేశంలో హిందూ దేవతలను పూజించేందుకు, ఊరేగింపులు చేయుటకు హిందువులకు స్వేచ్ఛ లేకపోవడం చాలా బాధాకరమని, పైగా అడ్డుకున్న హిందువులపై అక్రమ కేసులు పెట్టడంపై తీవ్రంగా వ్యతిరేకించారు. రాయచోటి హిందూ బంధువులకు జరిగిన అవమానాన్ని ఖండిస్తూ ఇలాంటి ఘటనలు పునరావతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని పోలీసులను హెచ్చరించడం జరిగింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులు బనాయించిన పోలీసు అధికారులను వెంటనే విధులను తొలగించి హిందువుల మనోభావాలను కాపాడాలని వారు తెలిపారు. లేనియెడల చలో రాయచోటి అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ రాయచోటికి చేరుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తిరుపతి ఆర్డిఓ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు సుబ్రహ్మణ్యం యాదవ్, ముని గంగిరెడ్డి, వెంకట ముని, ప్రసాద్, నరేష్ కుమార్ నాయుడు,సునీల్ కుమార్ యాదవ్, పురుషోత్తం రెడ్డి, హిందూ శేఖర్, డి.వి.రమణ,విశ్వహిందూ పరిషత్ సభ్యులు దీనదయాల్ నాయుడు,బజరంగీ దళ్ యువత అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: నాగేశ్వరావు




**నందికొట్కూరు ( ప్రశ్న న్యూస్ )** మండలం మల్లెల, బిజినమల గ్రామాలలో ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు కే వెంకటేశ్వర్లు తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి నిధులను తగ్గించడం జరిగిందని వారు ఆరోపించారు, వేసవి కాలంలో ఇస్తున్న సమ్మర్ అలవెన్స్ ను రద్దు చేయడం, గడ్డపార, మంచినీటికి, గంపకిస్తున్న వేతనాలను ఇవ్వకుండా నిలిపివేశారని, పనుల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా ఉపాధి కూలీలు వడదెబ్బకు మృత్యువాత పడుతున్నారని వారు ఆరోపించారు, పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గడ్డపార ,గంప ,సలిక పనిముట్లు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు, పనిచేసిన ఉపాధి కూలీలకు వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉన్న నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా ఉపాధి కూలీలను కడుపులు మారుస్తున్నారని వారు ఆరోపించారు, ఉపాధి పనుల దగ్గర గాయాలైన వారికి ప్రాథమిక చికిత్స కోసం గతంలో మెడికల్ కిట్టు ఇచ్చే వారిని నేడు ఇవ్వకుండా రద్దు చేశారని వారు ఆరోపించారు, వ్యవసాయ రంగంలో పని దినాలు తగ్గిపోయి వలసలు వెళుతున్నారని వలసలు నివారించేందుకు ఉపాధి హామీ చట్టం ద్వారా వంద రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరలు పెరిగాయని వాటికి అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలను రోజుకు 500 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఉపాధి మేటులకు పారితోషికం ఐదు రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన విజయవాడలో మహాధర్నను జయప్రదం చేసేందుకు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు బిజినముల గ్రామానికి చెందిన ఎం రంగన్న, రామన్న ,విజయ్ కుమార్ ,భాగ్యమ్మ ,మల్లెల గ్రామానికి చెందిన భీమగుండం ,బోయ సవారి, ఏ శ్రీనివాసులు ,మద్దిలేటి ,కృష్ణ, రమణమ్మ, ఎస్తేర్ అమ్మ, లక్ష్మీదేవి, మమత, రత్నకుమారి, కోటేశ్వరమ్మ ,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టమంచి సెల్వం కి ఘన సన్మానం



**చంద్రగిరి (ప్రశ్న న్యూస్)** నియోజకవర్గ నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టమంచి సెల్వం వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు పలు కుల సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కట్టమంచి సెల్వం నియామకం దళిత జాతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి అభిమానులు కార్యకర్తలు శివ, సూరి, ప్రేమ్ కుమార్, హరినాథ్, గిరి, ముని, తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృధా కాకుండా సమర్థవంతంగా

# సాగు నీటి నిర్వహణ జరగాలి

- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి : ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రజలకు వాస్తవ పరిస్థితుల పై సమాచారం ఎప్పటికప్పుడు అందించాలి
- 55 లక్షల ఎకరాలలో రికార్డు స్థాయిలో వరి పంట సాగు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మంత్రి ఆదేశాలు
- హార్టికల్చర్, ఆయిల్ పామ్ పంట వైపు రైతులను ప్రోత్సహించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్





**వేములవాడ/ సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్)** రబీ పంటలను కాపాడే నేపథ్యంలో ప్రాజెక్టుల నుంచి విడుదల చేసిన చుక్క నీరు వృధా కాకుండా సమర్థవంతంగా సాగునీటి నిర్వహణ జరగాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి యాసంగి సాగు నీటి సరఫరా పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం, ఎండిపోవడం తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్ధవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ ,ఇరిగేషన్,విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మంత్రి ఆదేశించారు. సాగు నీరు సరఫరా కాల్వల ద్వారా చేరని ప్రాంతాల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల పంట నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన,రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన కలెక్టర్ లు వెంటనే స్పందించి ఐ అండ్ పిఆర్ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద , 37 లక్షల బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. సాగర్ కేనాల్ లో నిర్వహణ సరిగ్గా లేకపోవడం షటర్ల వద్ద కొన్ని మరమ్మత్తు వల్ల చివరి ఆయకట్టుకు నీరు చేరుకోవడం లేదని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువలో విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని, 3 నియోజకవర్గాల మేర గోదావరి నీళ్లు 1500 క్యూసెక్కుల సీతా రామ ద్వారా తీసుకొని వచ్చామని తెలిపారు. కాల్వల పై మోటర్లు పెట్టి నీటి దుర్వినియోగం అవుతుందని అక్కడ రాత్రి సమయాల్లో విద్యుత్ బంద్ చేయాలని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయకట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఎక్కడికక్కడ బాధ్యతలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం , అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో 4 ,5 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలు ఉన్నాయని, వీటిలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. 7 జిల్లాలో 44 వేల ఎకరాలలో కొంత ఇబ్బందులు ఉన్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీల విడుదల చేశామని తెలిపారు. మరి కొన్ని జిల్లాలో సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో అదరపు ఎస్పి చంద్రయ్య ఈఈ ఇరిగేషన్ కిషోర్ డి ఏ ఓ అఫ్జలి బేగం ఆర్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలి

### ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** పగిడాల, మండలంలోని బీరవోలు గ్రామం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం కోల్పోయి బీరవోలు గ్రామంలో నివసిస్తున్న ప్రజలకుఉపాధి హామీ పనులు కల్పించాలని అధికారులకు డిమాండ్ నోటీసు ఇచ్చిన పనులు కల్పించలేదని పగడాల కేంద్రంలో రాజకీయాల వేధింపులతో ఫీల్డ్ అసిస్టెంట్ ని తొలగించడంతో ఫీల్డ్ అసిస్టెంట్ లేక ఉపాధి పనులు కల్పించడం లేదని గత 15 వారాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి, పక్కిరి సాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మునిస్వామి తో కలిసి బీరవోలు గ్రామ శివారులో ఒక గ్రూపు చేస్తున్నటువంటి ఉపాధి పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి, పక్కిరి సాహెబ్ మాట్లాడుతూ, చేసిన పనికి సకాలంలో కూలి డబ్బులు ఇవ్వకపోతే కూలీల కుటుంబాలు జీవనం ఎలా సాగుతుందో ప్రభుత్వం గుర్తించాలన్నారు, పనులు కావాలని డిమాండ్ నోటీసు ఇచ్చినవారికి 15 రోజుల లోపుపనులు కల్పించకపోతే వారికి సగం కూలి డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు, పనుల గుర్తింపులో నిర్లక్ష్యం ,అనువైన చోట పనులు కల్పించకపోవడం వల్ల కూలీలు ఉపాధికి దూరం అయ్యే పరిస్థితి నెలకొందన్నారు, ప్రభుత్వ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీరం అయ్యే ప్రమాదం ఉందన్నారు, పే స్లిప్పులు అమలు చేయకపోవడం ,పనికి హాజరైన కూలీల మస్టర్లను కూలీలకు అందుబాటులో పారదర్శకంగా ఉంచకపోవడంతో లక్షల రూపాయలు అవినీతి జరుగుతుందన్నారు, గతంలో వికలాంగుల కూలీలకు గ్రామానికి దగ్గరలో పనిపెట్టే వారిని కూలీలకు ఆటో ఛార్జ్ కింద రూ 50 ,మజ్జిగ, మంచినీరు వసతి కల్పించే వారన్నారు, గత ఐదు సంవత్సరాలుగా ఇలాంటి ఏ సౌకర్యం అమలు చేయడం లేదన్నారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీన చేసేందుకు బడ్జెట్లో నిధులు కోత పెట్టడమే కాకుండా గతంలో ఉన్న కొద్దిగా పా టి సౌకర్యాలను కూడా రద్దు చేసిందని వారు విమర్శించారు, పేదల గురించి పేదరికం నిర్మూలన గురించి మాట్లాడే రాష్ట్ర పాలకులు కేంద్రం అనుసరిస్తున్న ఉపాధి హామీ కూలీల వ్యతిరేక విధానాలను ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు, ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పరిరక్షణకు కూలీలు ఐక్యంగా పోరాటం సాగించాల్సిన అవసరం ఉందని కాబట్టి 12న విజయవాడలో జరిగే మహాధర్నలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు హనుమన్న ,చిన్న నరసింహ, నాగేశ్వరరావు, శివశంకర్, ఉపాధి కూలీలు టి మంగమ్మ, ఎన్ లక్ష్మి ,పద్మావతి ,సరోజమ్మ, నూర్జహాన్ ,మద్దిలేటి ,నాగన్న, ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలి అంటే ప్రజల సహకారం తప్పనిసరి

### - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** పశ్చిమ నియోజకవర్గములో ఎమ్మెల్యే గల్లా మాధవి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విస్తృతంగా పర్యటించారు. త్వరలో శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనుల ప్రారంభం కానుండటంతో ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను ఎమ్మెల్యే మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూగుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. దీని వలన వాహనదారులు ట్రాఫిక్ ను మళ్లించటం వలన నగరంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుందన్న భావనతో అంతర్గత రోడ్ల మీద ఆధారపడవలసివస్తుంది. ట్రాఫిక్ కు తగ్గ రోడ్లు ను నగర కమిషనర్ పులి శ్రీనివాస్ మరియు మునిసిపల్ అధికారులతో కలిసి పరిశిలించటం జరిగింది. ట్రాఫిక్ మళ్లింపు కోసం బ్రాడిపేట 14వ లైన్, కంకరగుంట ఆర్.యూ.బీ, పట్టాభిపురం పోలిస్ స్టేషన్ రోడ్డు, పట్టాభిపురం బ్రిడ్జి ప్రాంతాలను గుర్తించాము. ఈ ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్లను వేగంగా విస్తరించాలని తెలిపారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం తప్పనిసరి కాబట్టి అవసరమైన ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపునకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారం నుండిపనులు ప్రారంభమవుతుంది. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ చేపట్టాల్సి ఉంది. 10 రోజుల్లోపు మార్కింగ్ . ఆర్ డి. పి పనులను ప్రారంభిస్తాము. ముఖ్యముగా బ్రాడిపేట 14వ లైన్ లో రైల్వే గేటు ఓపెన్ చేయాలని రైల్వే శాఖ వారిని కోరాము. కాని రైల్వే వారు సాంకేతిక కారణాల వలన అనుమతి ఇవ్వలేదు. కాబట్టి కంకర గుంట ఆ ర్ యూ బి లో కొన్ని మార్పులు చేయదలిచాము. ప్రతిపాదనలు సిద్ధము చేసాము. అనుమతులు ఇచ్చాము. విస్తరణలో ప్రైవేటు ఆస్తులు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండులు, నష్టపరిహారం ఇస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, అడకా పద్మావతి, సాధు రాజేష్, జెట్టిబాబు, ఆళ్ళ హరి, దగ్గు కిరణ్,చిన్న బాజీ, కట్టా కాళీదాసు, అడపా మాణిక్యాల రావు,విజయలక్ష్మి, గుర్రం ప్రసాద్,కామినేని చంద్ర,షేక్ బాబు, బుడే, కురంగి శ్రీను, దళవాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఫాలో లాపతా లేడీస్ సంచలనం.. ఏకంగా పది అవార్డులు కైవసం

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే 'ఐఫా' అవార్డ్స్ వేడుక రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఘనంగా ముగిసింది. జైపూర్ ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 8వ తేదీన అట్టహాసంగా ప్రారంభమైన ఈ వేడుక.. ఆదివారంతో ముగిసింది. మొదట డిజిటల్ అవార్డులను ప్రకటించిన నిర్వాహకులు.. ఆదివారం రాత్రి చలనచిత్ర అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో కిరణ్ రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్' సంచలనం సృష్టించింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ కథ ఇలా ఏకంగా పది కేటగిరీల్లో అవార్డులు గెలుసుకుని సత్తా చాటింది. 'భూల్ భూలయ్యా 3'కు ఉత్తమ నటుడిగా కార్తిక్ ఆర్యన్ అవార్డు సొంతం చేసకున్నారు.



# మంచుకొండల్లో పోరాటం

'అఖండ' సినిమా బాలకృష్ణ కెరీర్‌కి మేలి మలుపు. ఎందుకంటే.. అక్కడ్నుంచి మొదలైన బాలయ్య విజయవిహారం ఇంకా అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. లైన్లో నాలుగు హిట్లను ఆపకుండా కొట్టారు బాలయ్య. ఇప్పుడు అయిదో హిట్ కోసం 'అఖండ 2- తాండవం' సినిమాని రెడీ చేస్తున్నారు. దాంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. దర్శకుడు బోయపాటి శ్రీను ఎంతో ప్రస్టేజియస్‌గా పానిండియా స్థాయిలో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. వచ్చే వారం నుంచి హిమాలయాల్లో షూటింగ్ ప్లాన్ చేశారు బోయపాటి. ఇందులో మురళీకృష్ణగా,అఖండ రుద్రసికిందర్ అఘోరాగా రెండు విభిన్నమైన పాత్రల్ని బాలయ్య పోషిస్తున్న విషయం తెలిసిందే. రేపు హిమాలయాల్లో అఖండ రుద్రసికిందర్ అఘోరా పాత్రపై కీలక సన్నివేశాలను తీస్తారట. ప్రేక్షకుల్ని రోమాంచితం చేసేలా ఈ సన్నివేశాలుంటాయని చిత్రబృందం చెబుతున్నది. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతోపాటు కీలక పాత్రధారులంతా పాల్గొంటారట. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి థమన్ సంగీతాన్ని సమకూరుస్తున్న విషయం తెలిసిందే.





## అలాంటప్పుడు విడిపోవడం

# బెటర్..: తమన్నా

పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి.'ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.

# సోషల్ మీడియా నేపథ్యంలో

రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన చిత్రం 'శారీ'. గిరికృష్ణ కమల్ దర్శకుడు. రవిశంకర్ వర్మ నిర్మాత. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌లో సత్య యాదు, ఆరాధ్యదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ నెల 21న పానిండియా స్థాయిలో సినిమా విడుదల కానుంది.

ప్రమోషన్‌లో భాగంగా మేడ్చల్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్ కళాశాల విద్యార్థులతో చిత్రబృందం ఇంటరాక్ట్ అయ్యారు. అగ్రదర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, హీరోహీరోయిన్లు సత్య, ఆరాధ్యదేవి, నిర్మాత రవిశంకర్‌వర్మ, రామ్‌గోపాల్‌వర్మ సోదరి విజయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రస్తుత సమాజంపై సోషల్‌మీడియా ప్రభావం ఎంతవరకు ఉంది అనే విషయంపై విద్యార్థుల అభిప్రాయాలను చిత్రబృందం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండువేల మంది విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు. సమాజంపై సోషల్‌మీడియా విష ప్రభావం ఎలాంటి పరిణామాలకు దారితీస్తున్నది? అనే అంశంపై తీసిన సినిమానే 'శారీ' అనీ, నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమా చేశామని రామ్‌గోపాల్‌వర్మ తెలిపారు. ఇంకా చిత్ర యూనిట్‌సభ్యులంతా మాట్లాడారు.





## లక్ష్యాన్ని ముద్దాడేదాకా

# వెనకడుగేయను: సమంత

'నా పదిహేనేళ్ల ప్రయాణం ఓ పాఠం.. ఆ పాఠం నుంచి పోరాటం నేర్చుకున్నా.' అంటున్నారు అగ్ర నటి సమంత. తన కెరీర్ పదిహేనేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, గడచిన కాలం గురించీ, భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాల గురించి సోషల్ మీడియాలో స్పందించారు సమంత. 'అపజయాలు ఎదురైనప్పుడు కెరీర్‌ను సవాలుగా తీసుకోవడం మామూలే. కానీ నేను విజయాలను సవాలుగా తీసుకుంటా. ఓ విజయం దక్కితే.. దాన్ని మించిన విజయం కోసం శ్రమిస్తా. అదే నా సక్సెస్ వెనుక ఉన్న రహస్యం' అని తెలిపారు సమంత. 'ఇక నుంచి కొత్త సమంతను చూస్తారు. నా ప్రయాణంలో అనుకున్న లక్ష్యాన్ని ముద్దాడే దాకా వెనుకంజ వేయను. నా ప్రయాణం భావితరాలకు పాఠం కావాలి. ఓ స్త్రీగా నాకంటూ చరిత్రలో కొన్ని పేజీలుండాలి.. అదే నా లక్ష్యం. దానికోసం ఇకనుంచి నా పోరాటం నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది.' అంటూ పేర్కొన్నారు సమంత. మహిళా దినోత్సవం నేపథ్యంలో ఆమె ఇచ్చిన ఈ స్టేట్మెంట్ చూసినవారంతా.. సమంతలో ఓ పొలిటికల్ లీడర్‌ని చూస్తున్నారు. భవిష్యత్‌లో పాలిటిక్స్‌లోకి వెళ్తుందేమో.. అంటూ కామెంట్లు కూడా పెడుతున్నారు. కొందరైతే 'తలైవీ..' అంటూ ఏకంగా జయలలితతో పోల్చేస్తున్నారు.

## రామరావణ

# సంగ్రామం మొదలైంది



నితేష్ తివారి 'రామాయణం' షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగుతున్నది. ఇటీవలే నితేష్ ఓ కీలక షెడ్యూల్‌ని పూర్తి చేశారు. శ్రీరాముడి పాత్ర పోషిస్తున్న రణబీర్‌కపూర్, రావణ పాత్ర పోషిస్తున్న యష్‌లపై ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. తదుపరి షెడ్యూల్ వచ్చేవారం నుంచి ముంబైలోనే మొదలు కానుంది. ఈ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణమంతా పాల్గొనగా, భారీ యుద్ధ సన్నివేశాలను చిత్రీకరిస్తారు. సీతగా సాయిపల్లవి నటిస్తున్న ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్‌సింగ్, లారా దత్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక పానిండియా సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్న విషయం తెలిసిందే. తొలి భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి, మలి భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయనున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది.

## అనుకోని అతిథికి

# మెగా సత్కారం

ఈ స్టిల్ చూసినవారంతా.. మెగాస్టార్ 'విశ్వంభర'లో శ్రీలీల స్పెషల్ సాంగ్ చేస్తున్నదా? అనే డౌట్ రాక మానదు. అసలు విషయం ఏంటంటే.. చిరంజీవి 'విశ్వంభర' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ అన్నపూర్ణ ఏడెకరాల్లో జరుగుతున్నది. అదే స్టూడియోలో మరో షూటింగ్‌లో ఉన్న శ్రీలీలకు.. పక్క సెట్‌లో మెగాస్టార్ ఉన్నారని తెలిసింది. అంతే.. ఆనందం ఆపుకోలేక 'విశ్వంభర' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చేసింది శ్రీలీల. చిరంజీవిని కలిసి పాద నమస్కారం చేసేసింది. మహిళా దినోత్సవం రోజున అనుకోకుండా వచ్చిన ఈ అతిథిని మెగాస్టార్ గౌరవంగా శాలువా కప్పి సత్కరించారు. అంతేకాక దుర్గాదేవి రూపం ముద్రించిన ఓ శంఖాన్ని కూడా బహూకరించారు. మెగాస్టార్ నుంచి ప్రత్యేకమైన బహుమతిని అందుకున్న శ్రీలీల.. ఆనందం వ్యక్తం చేస్తూ.. చిరంజీవితో ఉన్న ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేశారు. అదనమాట విషయం.



## వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

**పల్వెట్ సంస్థ జనరల్ మేనేజర్ అమిత్ రంజన్**



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందజేస్తూ వారి అభిమానాన్ని చురగొనడం ద్వారానే 40 సంవత్సరాలకు పైగా మార్కెట్లో నిలదొక్కుకోవడం జరిగిందని పల్వెట్ సంస్థ జనరల్ మేనేజర్ అమిత్ రంజన్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ లోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో శనివారం రాత్రి సంస్థ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంస్థకు సంబంధించిన పలు నూతన ఉత్పత్తులను జీఎం అమిత్ రంజన్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఇందులో పెట్ బాటిల్స్, ప్లాస్టిక్, స్టీల్ టిఫిన్ బాక్సులు, కూరగాయలు కోసేందుకు వాడే వివిధ రకాల కత్తులను మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ మేనేజర్ అమిత్ రంజన్ మాట్లాడుతూ వినియోగదారుల అభివృద్ధికి అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ ఉత్పత్తులలో మార్కెట్కు అనుగుణంగా వస్తువులను తయారు చేస్తున్నామన్నారు. నగరవేత్తంగా 301 మందికి పైగా డీలర్లు డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని వారి సహకారంతో విజయవంతంగా ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేసి వినియోగదారుల అభిమానాన్ని చురగొంటున్నమన్నారు. కార్యక్రమంలో సంస్థ రీజనల్ సేల్స్ మేనేజర్ నితిన్ రెడ్డి ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ సమస్యల పరిష్కార దిశగా..!

# సంఘం బలోపేతానికి కమిటీల ఏర్పాటు..!!

**- సిరిసిల్లలో బీసీ సాధికారత సంఘం నూతన కార్యాలయం ప్రారంభం**

**- నూతన సిరిసిల్ల కమిటీల నియామకం**

**- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్**

**వేములవాడ/ సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్)** బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో నూతన సంఘ కార్యాలయాన్ని పొలాస నరేందర్ ప్రారంభించారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి, సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ,యువజన కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. ఈ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కార దిశగా, బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘం కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని, అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని, ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదలకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని, గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జె శివరామ్ లు మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు విద్యలో పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ, మున్నూరు కాపు సంఘం జిల్లా



అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్, బీసీ నేత కందుకూరి రామ గౌడ్, నూతనంగా ఎన్నికైన పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుజ్జె శివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి, యువజన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయి, కృష్ణ , మహిళా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వంకాయల కావ్య,కొత్వాల్ ప్రమీల, ఉపాధ్యక్షులు చింతకుంట పద్మ, తదితర కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు సార్లు నేరం చేసిన వక్తికి రెండు కేసులలో శిక్ష

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... 2018 జనవరి నెలలో చిట్టోజీపల్లి గ్రామానికి చెందిన చల్మెడ సురేష్ s/o బాల నర్సయ్య age: 35 సంవత్సరాలు అనే వ్యక్తి ఒక అమ్మాయిని చెయ్యి పట్టి గుంజి నాతో పడుకో అని అసభ్య కారముగా ప్రవర్తించి చెయ్యితో కొట్టి అవమనించినాడు. వారి కూతురు పట్ల అసభ్యకరముగా ప్రవర్తించి వారి పరువు మర్యాదలకు బంగం కలిగించినాడు అని అట్టి వ్యక్తి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి చేగుంట పోలీసు వారు కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరుపరచగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి.పి లక్ష్మీ శారద ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన చల్మెడ సురేష్ అనే నేరస్థుడికి ఒక కేసులో 5 సంవత్సరాల శిక్ష మరియు 30,000/-రూ జరిమానా మరియు మరో కేసులో 5 సంవత్సరాల శిక్ష మరియు 30,000/-రూ జరిమానా విదించినారు.నిందితుని వివరాలు:చల్మెడ సురేష్ s/o బాల నర్సయ్య age: 35 సంవత్సరాలు కులంబీ SC మాదిగ , Occ: agriculture (v) చిట్టోజీపల్లి (%ఎ%) చేగుంట. మెదక్ జిల్ల జడ్జి వివరాలు శ్రీమతి.పి లక్ష్మీ శారద గౌరవనీయులైన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & ప్రధాన సెషన్స్ జడ్జి మెదక్ & fac posco court at medak.

**కేసు విచారణ అధికారులు:** శ్రీ రాజ్ కుమార్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోక్సో స్పెషల్ ట్రయల్ కోర్ట్ మెదక్ **జిల్లా.లైసనింగ్ ఆఫీసర్:**
బి. విటల్ SIP**ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్:** కె.సత్యనారాయణ SIP
**ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్:** జి.చైతన్య కుమార్ రెడ్డి SIP
CDO:-ఎన్. విట్టల్ PC-2317.

## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



**వేములవాడ ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్ ను వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**తార్నాక (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్ మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సఫాయి కర్మచారి మహిళలకు చీరలు స్వీట్లు పంపిణీ చేశారు. చుక్క పొద్దున లేచి సూర్యుడు శుభ్రతకు మారుపేరుగా నిలిచిన మెట్టుగూడ కేశవ్ నగర్ కాలనీలో తమ వృత్తుల నిర్వహిస్తూ ఉంటున్న సఫారీ కర్మ చారి మహిళలకు సన్మానం చేయడం జరిగింది. నిజంగా కాలనీలో పరిశుభ్రతకు మారుపేరుగా ఆ మహిళలు చేస్తున్నట్టు శుభ్రతను చూసి వారిని సన్మానించడం సావిత్రి పూలే లాంటి మహానయురాలు గొప్పతనం గురించి రాజేశ్వరి మాట్లాడుతూ మనము చదువుకొని ఇంత ఉన్నత స్థాయిలో మన మహిళలు ఉన్నారు. అంటే ఆ మహనీయురాలు అని సావిత్రి పూలే గురించి చెప్పడం జరిగింది తను చేసిన కృషి మన మహిళకు ఆదర్శమని సావిత్రి బాయ్ పూలే గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాన్వి. లలిత .యాదమ్మ శంకరమ్మ .పోచమ్మ సుధాకర్ పాల్గొన్నారు.

## మహిళా విద్య, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి సావిత్రిబాయి పూలే

**- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు : కొట్టెపల్లి సుధాకర్**



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** సామాజిక సంస్కర్త, మహిళల విద్య కోసం, వివక్షలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన వీరనారి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు, బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ సోమవారం ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు.

## న్యూజిలాండ్ పై భారత్ ఘన విజయం హర్షణీయం

**- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచిన టీమిండియాకు భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, తదితర భాజపా శ్రేణులు హృదయ పూర్వక అభినందనలు తెలిపి, ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ దుబాయ్ వేదికగా ఉత్కంఠభరితంగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా న్యూజిలాండ్ పై ఘన విజయం సాధించటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తమ అద్భుత ఆటతీరుతో టీమిండియా మరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా సత్తాను చాటి చెప్పిందన్నారు. భారత జట్టులోని క్రికెట్ క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామి కూలీల వేతనాలు తక్షణమేచెల్లించాలి

**ఎండలు భగ భగ- మజ్జిగ, మంచినీరు లేక కూలీలు విలవిల**

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు**



**కాకినాడ రూరల్ ( ప్రశ్న న్యూస్)** గ్రామీణ జాతీయ ఉపాధి పను లు అరకొరగా కల్పిస్తున్నారని చేసిన పనులకు జనవరి నెల నుండి వేతనాలు చెల్లించలేదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు. కాకినాడ రూరల్ తమ్మవరం, పండూరు పిఠాపురం మండలం నవ కొండవరం ఉపాధిహామి పనులు పరిశీలన కార్యక్రమం చేబట్టి ఉపాది హామీ కూలీలు సమస్యలు తెలుసుకుని వారి కూలీలు ఆవేదనను మధు మీడియాతో మాట్లాడారు. నిత్యావసరవస్తువుల ధరలు కూలీలు కొనుక్కుతినే పరిస్థితిలో లేవని దానికి తోడుగా చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు చెల్లించి పోతేఉపాదిహామీ కూలీలు పూట గడవని పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం



ఉన్న నియోజకవర్గమని చూడకుండా అధికారులు ఉపాధి కూలీలు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనిముట్లు మజ్జిగ మంచినీరు బరకాలతోనీడ సౌకర్యం ఇలాంటివి ఏమీ లేకుండా పనులు కల్పించడం చాలా బాధాకరమని వృద్ధులకి వికలాంగులకి పనిలేదని వీరికి పనికల్పించమంటేబెదిరింపు చర్యలు చేస్తున్నారని ఆయన అన్నారు 600రూపాయలువేతనం 200రోజులుపనిదినాలుకల్పించితక్షణమే ఉన్నత అధికారులు వీటి మీద దృష్టి పెట్టి ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అధ్యక్షులు సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాక రామకృష్ణ వాసంశెట్టి బాబురావు వాసించేటి మని చీకట్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

**కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సారా నిర్మూలనకు ప్రభుత్వం నవోదయం 2.0 పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ మేరకు నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు ముందు సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని ఈ ప్రాంతాల నుండి అక్రమ రవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటు సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని వీటన్నింటినీ నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సారా తయారు చేసే వ్యక్తులు కచ్చితంగా పునరావాసం కల్పించాలని కోరుతారని ఇందుకు సంబంధించి డిఆర్డిఎ, డ్వామా అధికారులు పునరావాస కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సారా తయారు చేసే వ్యక్తుల జీవన ప్రమాణాలకు, స్వయం ఉపాధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసే వ్యక్తులు, తరలించే వారు, విక్రయించే వారిని గుర్తించి వివరాలు సేకరించేందుకు గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ అటవీ ఎక్సైజ్ అధికారులతో పాటు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీల ద్వారా సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన వారిపై బైండోవర్ నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా నవోదయం 2.0 పోస్టర్ ను కలెక్టర్, జెసిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి , అనధికార ఆక్రమణల తొలగింపు: కమిషనర్



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్ల విస్తరణ, అనధికార ఆక్రమణల తొలగింపు తప్పనిసరని, నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కమిషనర్ , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్ ఎల్ ఎ గల్లా మాధవి , జిఎంసి అధికారులతో కలిసి టిజెపిఎస్ కాలేజి సెంటర్, కంకరగుంట ఆర్యుబి, బ్రాడీపేట 1వ లైన్ ప్రాంతాల్లో పర్యటించి, ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు త్వరలో ప్రారంభం కానున్నందున ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాస్టర్ ప్లాన్ మేరకు రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని, 10 రోజుల్లో ఆర్డీపిలు సిద్దం చేసి, పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.ట్రాఫిక్ మరలింపులో కంకరగుంట ఆర్యుబి చాలా కీలకమని, సదరు ప్రాంతంలో స్థానిక ఎంఎల్ఏ, ట్రాఫిక్ పోలీస్ ల సూచనల మేరకు తీసుకోవాల్సిన పనులకు అనుమతులు మంజూరు చేశామన్నారు. రోడ్ల విస్తరణలో ప్రభావితమయ్యే భవనాలకు నష్ట పరిహారం, స్తలాలకు టిడిఆర్ బాండ్లు అందిస్తామని, ఎంఎల్ఏ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా జిఎంసి నుండి కృషి చేస్తామన్నారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభానికి ముందే ట్రాఫిక్ డైవర్షన్ కి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్దం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు రోడ్ల విస్తరణ తప్పనిసరని, విస్తరణలో ప్రభావిత భవన యజమానులు, ఆక్రమణదారులు ప్రజా సౌకర్యం కోసం సహకరించాలని కోరారు. ట్రాఫిక్ రద్దీ ఉండే పలు రోడ్లను గుర్తించామని, ఆయా రోడ్ల విస్తరణ పనులను వేగంగా ప్రారభించాలన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఏసిపి రెహ్మాన్, ఎస్ఎస్ సోమశేఖర్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, అడకా పద్మావతి, అందుగుల సంతోష్, జిఎంసి అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 13 కోట్ల నిధులు నీళ్ళ పాలు

**- అధికారులను అప్రమత్తం చేస్తున్నా స్పందన లేదు- కాంట్రాక్టర్ పై అంత ప్రేమ ఎందుకు.?**

**- పెద్ద సార్ వాట ఎంత.?- చెక్ డ్యామ్ నిర్మాణాలపై పర్యవేక్షణ చేసే తీరిక లేదా.?**


ప్రజాప్రశ్న

నాసిరకంగా చెక్ డ్యాం నిర్మాణం





**సుజాతనగర్ (ప్రశ్న న్యూస్)** మండలంలో కొనసాగుతున్న చెక్ డ్యామ్ నిర్మాణ నాణ్యత లోపంపై వివరాలతో సహా వార్తలు వచ్చినప్పటికీ వాటిని పర్యవేక్షిండంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు నాసిరకంగా సంబంధిత అధికారులతో కుమ్మక్కై పైపైన పనులు చేస్తున్నారని, బిల్లులు మాత్రం ఎక్కువగా చూపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

### నాణ్యత లోపాలపై పర్యవేక్షణ ఏది

చెక్ డ్యామ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని,

నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శలు ? వస్తున్నప్పటికీ పర్యవేక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలున్నాయి. అవగాహన లేని ఇంజనీరింగ్ కారణంగా పనుల్లో నాణ్యత లోపించిందన్న ఆరోపణలున్నాయి.

### చేతులు కాలాక ఆకులు పట్టుకుంటారా

నాణ్యత లోపం వల్ల చిన్నపాటి వరదలకు చెక్ డ్యామ్ లు తెగిపోయే ప్రమాదం ఉందనే ఆరోపణలున్నాయి.

# అసెంబ్లీకి వస్తా...

## కాంగ్రెస్ అంతు చూస్తా : కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి పోయారని మాజీ సీఎం కెసిఆర్ అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రభుత్వ తీరును ఎండగడతానని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోంది. కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు ఇప్పుడు తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ దే అధికారం వచ్చే నెల 27న వరంగల్లో లో జరిగే సభలో కాంగ్రెస్ బీజేపీని నిలదీస్తాం అని పేర్కొన్నారు.

# పబ్లిసిటీకే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం



- ప్లాస్టిక్ రహితం ఇంకెంత దూరం
- రాష్టములో ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ
- అవగాహన లోపమా.? పాలకుల నిర్లక్ష్యమా.?
- తెలంగాణలో విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం బహిరంగంగా విక్రయాలు
- పట్టించుకోని మున్సిపల్అ ధికారులు
- రోగాలతో ప్లాస్టిక్ భూతంలా భయపెడుతోంది




"ఇల్లు, వాకిలి, వీధి, కాల్వలు, చెరువులు,ఇలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కమ్మేస్తోంది. ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు. దీనికి ప్రజల అవగాహన లోపమా.? మేడ్చల్ పురపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యమా.? తెలంగాణ రాష్ట్రంలో పట్టణంతో పాటు మండలంలో విచ్చలవిడిగా కవర్ల వినియోగం దీనికి సంకేతం ! 50 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. దీన్ని పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా నగర వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి. ఫలితంగా పర్యావరణం పూర్తిగా దెబ్బతింటోంది.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ పై యుద్ధం ప్రకటించాయి. పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించినా తెలంగాణ రాష్ట్రం లో జిల్లాలతో పాటు మండలంలో మాత్రం ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పాలిథీన్ కవర్లు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ హెూల్సేల్ షాపులపై పురపాలక సంస్థ అధికారులు ఇంతవరకు దృష్టిపెట్టిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. కిళ్ళీ కొట్టు నుంచి సూపర్ మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఒకొక్క మండలం నుండి రోజుకు దాదాపు ఐదు నుంచి పది టన్నుల చెత్త సేకరించాల్సి ఉంది. అయినప్పటికి దీనిపై మున్సిపల్ ఉన్నత అధికారులు దృష్టి పెట్టడం లేదు. జాతీయ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చట్టం- 2016 ప్రకారం 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధం. వీటివల్ల పర్యావరణం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని స్థానిక సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీచేసింది. అయినా తెలంగాణ లో అధికారులు ప్లాస్టిక్ నిషేధాన్ని సీరియస్ గా తీసుకోలేదు. కానీ దీనిని పక్కాగా అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. జిహెచ్ఎంసి పురపాలక సంఘంల కమిషనర్లు కూడా ప్లాస్టిక్ నిషేధం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### నిబంధనలను అతిక్రమిస్తున్న వ్యాపారసంస్థలు

ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు చేపట్టినప్పటికీ పలు వ్యాపార సంస్థలు పట్టించుకోవడం లేదు. తమ వ్యాపారాల లాభం కోసం ప్లాస్టిక్ను ఇష్టారీతిన వాడుతున్నారు. ప్లాస్టిక్ లేనిదే జీవితం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. యథేచ్ఛగా ప్లాస్టిక్ వస్తువులు, బ్యాగులను వినియోగిస్తున్నారు. పలువురు నిపుణులు కూడా
ప్లాస్టిక్ ను వాడవద్దని చెప్పినప్పటికీ ప్రజలు కూడా పట్టించుకోవడంలేదు. చిన్న వ్యాపారస్తుల నుంచి మొదలుకొని పెద్ద పెద్ద వ్యాపారులు ప్లాస్టిక్ బ్యాగులనే వినియోగదారులకు అంటగడుతున్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో చెత్త కన్నా ప్లాస్టిక్ బ్యాగులు, గ్లాసులు, వస్తువులు ఎక్కువగా కనబడడం గమనార్హం. ఫంక్షన్ హాలులో కూడా ప్లాస్టిక్ వస్తువులను వాడుతున్నారు. తినే అన్నం ప్లేట్ మొదలుకొని చేతులు కడుక్కునే గ్లాసుల వరకు ప్లాస్టిక్ నే వాడుతుండడం గమనార్హం.

### ప్లాస్టిక్ వాడడంతో కలిగే నష్టాలు..

ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం. దీనితో అనేక వస్తువులను తయారు చేయవచ్చు. ఇవి అత్యంత అందంగాను, రంగురంగులతో ఉండి అత్యంత చౌకగా ఉండడంతో ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది. కానీ దీని వలన కలిగే హాని అంతా ఇంతా కాదు. ప్రాథమిక కారణం



కా లం వ లం
మూసుకుపోవడం, భూగర్భ జలాల కాలుష్యం మొదలైన వాటితో విచక్షణ రహితంగా ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్లాస్టిక్ భూగర్భంలో కలిస్తే కొన్ని వేల సంవత్సరాలైనా అవి భూమిలోనే ఉంటాయి. దీంతో ప్రాణి కోటికి తీవ్రమైన హాని కలుగుతుంది. ప్లాస్టిక్ రహిత సమాజంగా మారాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది.

విక్రయదారులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

జాతీయ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చట్టం-2016 ప్రకారం 50 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం కలిగిన సంచులు, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేసే వారితో పాటు వాటిని విక్రయించేవారంతా తమ పేర్లను మున్సిపల్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ప్రతి నెలా రూ.నాలుగు వేలు ఫీజు కింద చెల్లించాలి. అలా కాకుండా ఎవరైనా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు, ఇతర వస్తువులను ఉత్పత్తి చేసినా, విక్రయించినా రూ.ఐదు వేలు జరిమానా విధించవచ్చు. ఒకవేళ కొనుగోలుదారులు ఎవరైనా 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన సంచులతో దొరికితే జరిమానా విధించే అధికారం అధికారులకు ఉంటుంది.

### ప్రజారోగ్యం పై ప్రభావం

ప్లాస్టిక్ సంచులను విచ్చలవిడిగా వినియోగించడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ సంచులను డంపింగ్ యార్డుల్లో తగులబెట్టడం వల్ల వెలువడే విషవాయువులు శ్వాసకోశ వ్యాధులు, కేన్సర్ వంటి రోగాలకు కారణమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే డ్రైనేజీల్లో పేరుకుపోయే ప్లాస్టిక్ వ్యర్థాలు దోమలకు ఆవాసాలుగా మారి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి రోగాల వ్యాప్తికి కారణంగా మారుతున్నాయి.

## జగిత్యాల జిల్లాలో

# వీధి కుక్కల భీభత్సం

- 6 సం. బాలునికి రాబిస్
- పలు చోట్ల చిన్నారులకు కుక్క కాట్లు
- అధిక తీవ్రత గల ప్రాంతాలు వెల్గటూర్, మోహనరావుపేట, కోరుట్ల , కత్లాపూర్: డీఎంఎచ్ఓ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అంటున్న అధికారులు



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో రోజు రోజుకూ వీధి కుక్కలు బీభత్సవాన్ని సృష్టిస్తున్నాయి. మరీ ఇళ్లలోకి వచ్చి ఎగబడి కరుస్తున్నాయి. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, కొన్ని చోట్ల పిల్లలు , వృద్ధులు ప్రజలపై దాడిచేసి గాయపరిచిన సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా రోడ్లపై దొరికిన వారిని దొరికినట్లు కరుస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. గుంపులు గుంపులుగా వీధుల్లో సంచరిస్తూ చిన్నారులపై దాడికి దిగుతున్నాయి. వరుస దాడులతో కుక్క కాటు బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు.



ఇటీవల కాలంలో కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. ఏ వైపుగా ఏ కుక్క దాడి చేస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బయటకు వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేవరకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుంటున్నారు. నిత్యం ఏదో ఒక చోట వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల్లో నడుచుకుంటూ వారిపైనే కాదు, ద్విచక్ర వాహనదారులపై వెంటపడి తరుముతున్నాయి. ఇంటి నుంచి బయటకు రావాలంటే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు. జగిత్యాల జిల్లా వైద్యాధికారి, నేషనల్ రేబిస్ కంట్రోల్ ప్రొగ్రామ్ నోడల్ అధికారి, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపల్ అధికారులకు, జిల్లా పంచాయత్ అధికారి, జిల్లా వెటర్నరీ అధికారికి లేఖ రాయడం జరిగింది. ఈ లేఖ లో వెల్గటూర్, మోహనరావుపేట, కోరుట్ల , కథ్లాపూర్ ప్రాంతాలను, అధిక తీవ్రత గల ప్రాంతాలుగా ప్రకటించారు. వెల్గటూర్ లో 6 సం. బాలునికి రాబిస్ పాజిటివ్ గా గుర్తించారు. మోహనరావుపేటలో 9 సం. బాలికని, కోరుట్ల లో 5 సం. చిన్నారి మరియొక మహిళ ను, కత్లాపూర్ లో 2 సం. బాలున్ని కుక్కలు తీవ్రంగా కరచి గాయ పరచాయని వారి లేఖ లో తెలిపారు. వీధి కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్న ఎలాంటి ప్రయోజనాలు కనబడట్లేదని ప్రజలు వాపోతున్నారు. జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల్లో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. గతంలో హైదరాబాద్ శివారు మేడ్చల్ జవహర్ నగర్లో వీధి కుక్కల దాడిలో చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. 18 నెలల చిన్నారిపై వీధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేశాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అంతే కాకుండా హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ లో ఆరు బయట ఆడుకుంటున్న చిన్నారి కృతిక పై వీధి కుక్క దాడి చేసి విచక్షణ రహితంగా గాయపరిచింది. స్థానికులు గమనించి చిన్నారిని కాపాడడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588